ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 21 ఫిబ్రవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 348 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది. ÷గుజరాత్‌లోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి

మిగతా 12లో..

మక్తల్ ఎమ్మెల్యేపై సీఎం రేవంత్‌కు ఫిర్యాదు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై ఆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అవినీతి చేశాడంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగా లేఖ రాశారు. ఎన్నికలకు ముందు డబ్బులు లేవని అప్పులు తీసుకున్న వాకిటి శ్రీహరి

మిగతా 2లో..

మీ సహకారంతోనే..

బీఆర్ఎస్ అండతోనే ఏపీ జలదోపిడీ

కృష్ణా జలాల్లో 200 టీఎంసీలు చాలన్న ఘనులు

శ్రీశైలం, సాగర్‌లను ఏపీకి అప్పగించి చోద్యంచూశారు

నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు

బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్

ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమీషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వేలకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు.

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్

- మిగతా 2లో

23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం

స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): యాదాద్రిలో జరుగుతున్న శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆదివారం 23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం జరుగనుంది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనారసింహ దివ్యస్వర్ణ విమాన గోపురమహా

- మిగతా 2లో

మొద్దు నిద్ర వీడండి

కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం

బీఆర్ఎస్ పాలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది

- తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది
- నీటి తరలింపు ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యం
- శిలావిగ్రహాల్లా చూస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం

- మిగతా 2లో

ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

ప్రమాణం చేయించిన వీకే సక్సేనా

హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు

ఎన్‌డి పక్షాన పలువురు సీఎంలు, డిప్యూటి సీఎంలు హాజరు

ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల

- మిగతా 12లో

హైడ్రాను మరింత పటిష్టం చేయాలి

భూ కబ్జాదారుల ఆటకట్టిస్తున్న హైడ్రా విలేకరుల సమావేశంలో శివారు ప్రాంత బాధితులు

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాను మరింత పటిష్టం చేయాలని పలువురు భూ కబ్జాదారుల బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాదారుల నుంచి

- మిగతా 2లో

కరెంట్‌షాక్‌తో ముగ్గురు మృతి

నిజామాబాద్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయం జరగలేదు

- రూ.1.08 లక్షల కోట్లు కేటాయింపు
- కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు
- 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే దుష్ప్రచారం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): ఈసారి కేంద్ర బడ్జెట్ లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్ లోని మెర్క్యూరీ హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ లెక్కలు వివరించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధమని.. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు కాంగ్రెస్ నేతలు అని మండిపడ్డారు. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని.. విమర్శించారు. తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా అని కాంగ్రెస్‌కు బండి సంజయ్ సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు మేం సిద్ధమన్నారు. ప్రధాని హోదాకు గౌరవం ఇవ్వకుండా అవాకులు పేలడం సరికాదన్నారు. ఏపీతో కుమ్మక్కై తెలంగాణకు అన్యాయం చేసిన

- మిగతా 2లో

ఎన్నిక ఏదైనా విజయం మనదే

- ఎన్‌డిఎ పక్ష సమావేశంలో ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ నేతలకు బిజెపి మధ్యాహ్న విందు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): ఎన్నిక ఏదైనా ఇక ఎన్‌డిఎదే విజయమని, ఎక్కడా తగ్గేది లేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బెంగాల్ కావచ్చు, బీహార్ కావచ్చు, కేరళ అయినా విజయం తమ కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సీఎంలు,

- మిగతా 2లో

ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి): నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.

సంపాదకీయం

సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం !

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుతు÷-÷-పై అజమాయిషీ, ఆడట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్స్ఛేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్స్ఛేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్స్ఛేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్స్ఛేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.

ఎన్నిక ఏదైనా విజయం మనదే

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. అలాగే బీజేపీ ఎన్డీయే నేతలకు ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి, ఎన్డీయే పక్షాల సీఎంల సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వాల పనితీరు ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా, డిప్యూటీ సీఎం పర్వేష్ సాహెబ్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా సీఎం, డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన ఈ ఇద్దరినీ ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు అభినందించారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి అజెండాపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే మోడీ ఎక్స్‌లో కూడా ఇదే పోస్ట్ చేసారు. ఇక ఎన్నిక ఏదైనా తమదే విజయమని అన్నారు. ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి.. రాజధాని అమరావతి పనులు స్థితిగతులను మోదీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి అన్ని విధాలా తోడ్పాటు ఉంటుందని చెప్పగా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు చెప్పినట్లు సమాచారం. ఓవైపు ఏపీలో కూటమి నేతల మధ్య విబేధాలు ఉన్నాయంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైసీపీ నేతలు ఈ తరహా విమర్శలు చేస్తున్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వేదికగా ఈ విమర్శలకు ప్రధాని మోదీ చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. వేదికపై పవన్ కళ్యాణ్, చంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇద్దరితో చమత్కరించిన మోదీ మిగతా ఎన్డీయే నేతలతో పోలిస్తే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో కూటమి మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేవనే విషయం స్పష్టమైంది.

24న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన

–టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు

–సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్(ప్రజాజ్యోతి): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ

కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ పై నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ సభ్యులు ఆయా అంశాలపై దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలతో పాటు తక్షణం పరిష్కరించాల్సిన పలు అంశాలపై పై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశం ఆమోదించిన తీర్మానాలను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య గురువారం మీడియాకు విడుదల చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించిందని తెలిపారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ,దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు

ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని వాఖ్యానించారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కొత్త ప్రభుత్వానికి ఏడాదిగా సమయం ఉన్నా, ఇంత వరకు పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

25 నుంచి సభ్యత్వ నమోదు

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మాణం చేసింది.అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని, జర్నలిస్టులంతా ఐక్యత, హక్కుల సాధన కోసం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి భవిష్యత్తు కార్యాచరణలో భాగస్వాములు కావాలని వారు

పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత అన్ని జిల్లాల ఫెడరేషన్ మహాసభలు నిర్వహించాలని, మార్చి 29న రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరపాలని సమావేశం నిర్ణయించినట్లు వారు తెలిపారు. సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కొప్పు నిరంజన్, విజయానంద్,కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సలీమా, తన్నీరు శ్రీనివాస్, కర్రా అనిల్ రెడ్డి, ఈ. చంద్రశేఖర్, జగదీష్,రాజశేఖర్, మానిక్ ప్రభు,నవీన్,కార్యవర్గ సభ్యులు మణిమాల, కె. పాండురంగారావు ,నాయిని శ్రీనివాస రావు పి నాగవాణి,పరిపూర్ణం, రమేష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

23న స్వర్ణగోపుర మహాకుంభాభిషేకం

మొదటిపేజీ తరువాయి..

కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఉన్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రం అందించారు. ఆలయ పూజారులు సిఎం రేవంత్‌కు ఆశీర్వచనం చేశారు.

మీ సహకారంతోనే..

ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నిళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

మొద్దు నిద్ర వీడండి

మొదటిపేజీ తరువాయి..

అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, ఢిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేనందువల్ల, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నందువల్ల నీటిని తరలించుకునేందుకు చంద్రబాబుకు సులువు అయింది. ఇష్టం వచ్చినట్లు జలదోపిడీ జరుగుతోంది, ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి పరోక్షంగా సహకరిస్తున్నారు. ఈ ఏడాది ఇవాళ్టి వరకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదు. కృష్ణా బోర్డు కేంద్రం నియంత్రణలో ఉందా%% ఏపీ నియంత్రణలో ఉందా%% అన్న అనుమానం కలుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. నీటిని తరలించుకుపోతుంటే శిలావిగ్రహాల్లా చూస్తున్నారు. అవసరమైతే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉండి ఏం లాభం? కేంద్ర మంత్రిగా ఉండి నీళ్ళు తెస్తారా%% చంద్రబాబుకు వత్తాసు పలుకుతారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రధాని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఇంటి ముందు ధర్నా చేద్దాం. రాష్ట్రం కోసం ఉపయోగపడని పదవులు ఎందుకు? సందర్భాన్ని బట్టి స్పందించాలి. నాగార్జున సాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలు ఉపసంహరించాలి, లేదంటే శ్రీశైలంలో కూడా పెట్టాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చేత కావడం లేదు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా చూడాలి. ప్రాజెక్టులకు అనుమతులు తేవడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. 15 నెలలు అయినా ప్రాజెక్టులకు అనుమతులు తేవాల్సింది%% డీపీఆర్‌లు వెనక్కు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఉద్దేశపూర్వకంగా మేడిగడ్డను పండబెట్టారు, ఆర్నెళ్లలో మరమ్మత్తులు పూర్తి చేసే అవకాశం ఉన్నా చేయడం లేదు. ఏపీ యథేచ్ఛగా నీరు తీసుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరడం కాదు%% ఇప్పుడు పోతున్న నీటి గురించి మాట్లాడాలి, కేంద్ర మంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తే బాగుంటుంది. కేసీఆర్ ప్రతినిత్యం సమీక్ష చేసేవారు%% ఇప్పుడు సీఎం, మంత్రి కనీసం పట్టించుకోవడం లేదు. గత పాలకుల పుణ్యం కారణంగానే తెలంగాణకు 299 టీఎంసీల తాత్కాలిక కేటాయింపు జరిగింది. తెలంగాణకు 575 టీఎంసీల నీరు తెచ్చుకునేందుకు సెక్షన్ 3 దోహదపడుతుంది. కేవలం నిర్లక్ష్యం, వైఫల్యం, లొంగిపోయిన కారణంగానే నీటి దోపిడి. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య పరోక్ష సంబంధం%% గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో? రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలి, మేమూ కలిసి వస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే

మొదటిపేజీ తరువాయి..

అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

మక్తల్ ఎమ్మెల్యేపై సీఎం రేవంత్‌కు ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పుడు తన ఇంటి పక్కనున్న మరో ఇల్లును కోటి 50 లక్షలు పెట్టి ఎలా కొన్నాడు? అని ప్రశ్నించారు. అలాగే లహరి కన్వేషన్ పక్కన 100 గజాల స్థలం, హైదరాబాద్‌లో 5 ప్లాట్లు, భూత్పూర్ దగ్గర 10 ఎకరాల భూమి, కుటుంబసభ్యులు తిరగడానికి 5 కార్లు ఎలా వచ్చాయి? అని నిలదీశారు. వైన్ షాపులో పని చేసే నాగరాజు అనే వ్యక్తి వాకిటి శ్రీహరి గెలిచాక కోట్ల రూపాయలకు ఎలా పడగెత్తినాడు? వాకిటి శ్రీహరి అనుచరులు కల్లు మాఫ్లు చేసుకునే గౌడ కులస్తులతో మామూళ్లు ఎందుకు వసూలు చేస్తున్నారు? వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తే మక్తల్ మొత్తం నాశనం అవుద్ది అంటూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలోని పలువురు పెద్దలకు మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు లేఖలు రాశారు. ప్రస్తుతం ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఈ లేఖపై రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే.

హైడ్రాను మరింత పటిష్టం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొంటున్న సమస్యలకు హైడ్రా పరిష్కారం చూపుతోందన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరం, శివారు ప్రాంతాలకు చెందిన బాధితులు నాగేశ్వరరావు, సాయికుమార్, చంద్రశేఖర్, తనూజ, శ్రీనాథ్, గాయత్రి, నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హ

షాట్ పుట్‌లో సంపత్‌కు పతకం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి) : ఈనెల 18 వ తేదీనుండి 19 వ తేదివరకు వరకు ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం నాగంపేట గ్రామానికి చెందిన ఈర్ల సంపత్ రాష్ట్రస్థాయిలో సత్తా చాటి పురుషుల విభాగంలో పతకం సాధించాడని కోచ్ సల్పాల సంతోష్ యాదవ్ తెలిపారు. షాట్ పుట్‌లో సంపత్ కంచు పతకం సాధించాడని అయన తెలిపారు. మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి ఈ. మారయ్య మాట్లాడుతూ యువతకు క్రీడలు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ రానున్న కాలంలో క్రీడల పట్ల మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. కోచ్ సంతోష్ యాదవ్‌ను, అథ్లెట్ సంపత్‌ను అభినందించారు.

బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించండి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి) : బెల్లంపల్లి పట్టణంలో 23 వార్డు స్టేషన్ రోడ్ కాలనీ లో ఉమ్మడి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలల్లో భాగంగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు గ్రాడ్యుయేట్ ఓటర్లని కలిసిన బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారాపు శ్రావణ్ అనంతరం మోదీ దేశానికి చేస్తున్న సేవలను వివరిస్తూ ప్రచారాన్ని ఉధృతం చెయ్యడం జరిగింది.

తప్పుడు అఫిడవిట్‌తో పోలీస్ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి అరెస్ట్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి) : తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు చూపించి పోలీసు వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు కాసిపేట ఎస్సై వొల్లాల ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్టేషన్ పెద్దనపల్లికి చెందిన కోవెల శ్రావణ్ తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫీడవిట్ చూపించి పోలీసు వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పోలీసు స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపి చెక్ బౌన్స్ కేసు ఉన్నట్లు వెల్లడించారన్నారు. తప్పుడు ధ్రువపత్రాలు చూపి సర్టిఫికెట్ పొందాలనుకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి : ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2వ తెదిన గుడిహత్నూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆదివాసి సేన జిల్లా క్యాంపు కార్యాలయ ప్రారంభోత్స కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి గ్రామ పటేళ్లు, గోండ్వన రాయి సెంటర్ సార్మేడిలు, ఆదివాసి సేన కుటుంబ సభ్యులు, వివిధ ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసి తోమ్మది తెగల నాయకులు ఆధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోడషం లక్ష్మణ్, ఆదివాసి సేన వివిధ మండలల అధ్యక్షులు మేస్రం సుదర్శన్ (ఇంద్రవెల్లి)సేడ్మకి కాశీరం (ఇంద్రవెల్లి), ఉయిక శ్యాంరావు (గుడిహత్నూర్), నైతం తుకారాం (తాంసి), ఉయిక ధర్మారావు (భీంపూర్), సిడం గజేంధర్ (బోథ్), పెందోర్ చందు(ఆదిలాబాద్) తోడషం జాలీంషావ్(ఆదిలాబాద్) మడవి హన్మంతరావు(బోథ్) కోవ కాశీనాథ్ (నేరడిగోండ) వేర్కడ కృష్ణ కుమార్ (ఆదిలాబాద్) మర్సకోల సుధాకర్ (ఆదిలాబాద్) మడవి రాము (గుడిహత్నూర్) తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, ఎన్టీఆర్ స్టేడియం పక్కనున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని టీచర్స్, గ్రాడ్యుయేషన్ పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్స్‌లు, ఓటింగ్ మెషీన్లు, ఇతర అవసరమైన సామగ్రి సమయానికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు తగిన సూచనలు అందించాలని, వారికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, తాసిల్దారులు రాజు, సంతోష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) : బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కేజీబీవీ లక్ష్మణచందా పాఠశాలలో జిల్లా విద్యాశాఖ సహకారంతో ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి బాలశక్తి నూతన ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి, జిల్లాలోని 57 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం ద్వారా ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్యం, నైపుణ్యాల పెంపు, క్షేత్ర పర్యటనలు వంటి అంశాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేయడానికి, అదనంగా ధర్మసేవ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారథ్యంలో ధ్యానం, యోగ, నైతిక విలువలతో కూడిన విద్య, ఆటలు, మార్షల్ ఆర్ట్స్ వంటివి జోడిస్తూ, విద్యార్థులను అన్ని అంశాల్లో పరిపుష్టం చేయడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతీ విద్యార్థిని ఉద్యోగం సాధించాకనే, తమ పెళ్లి గురించి ఆలోచించాలని, ఆలోచిస్తామని విద్యార్థినులు అందరిచేత ప్రతిజ్ఞ తీసుకున్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించారు. లెక్కలను చేయించి జవాబులు రాబట్టారు. అంతకుముందు కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర ఫౌండేషన్ ప్రతినిధి నిశాంత్ రెడ్డి, తహసీల్దార్ జానకి, ఎంపిడిఓ రాధా, విద్యాశాఖ అధికారులు పద్మ, యన్ ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి నవిత, ప్రత్యేక అధికారినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గొండి ధర్మ గురు హీరాసుక ఉత్సవాల ఆహ్వాన పత్రిక

- ఆదివాసి ఫర్దాన్ సమాజ్ సేవా సంఘం! - ఆహ్వాన పత్రిక

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20 : బజార్ హత్నూర్ మండల్ కేంద్రంలో గురువారం ఆదివాసి పర్దాన్ సమాజ్ సేవా సంఘం. జిల్లా అధ్యక్షులు ఉయిక సుదర్శన్ మరియు భోత్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో. గోండి ధర్మ గురు హిరాసుక జయంతి ఉత్సవాల పురస్కరించుటకు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగినది, ఆదివాసి పర్ధన్ సమాజ్ సేవా సంఘం, ఉత్సవాలు, తేదీ23/2/2025 రోజు అదిలాబాద్ రామ్ లీలా మైదానంలో జయంతి ఉత్సవాలు జరుపబడును కావున అందరూ ఆహ్వానితులే, తేదీ25/2/2025 మంగళవారం ఉదయం10:30ని" బోత్ డివిజన్ కమిటీ వారి ఆధ్వర్యంలో. ఆదివాసి నగర్ ఇచ్చోడాలో జయంతి ఉత్సవాలు జరుపబడును కావున ఇట్టి ఉత్సవాలకు ఆదివాసి 9 తెగలు మరియు రాయి సెంటర్ వారు. పర్ధాన్ కులస్తులు.ఉద్యోగ ఉపాధ్యాయులు. మహిళా సంఘాలు.యువకులు. అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో, బజారత్నూర్ కుర్సెంగ భీమ్రావు పి.హెచ్.సి. జల్కే పాండురంగ్ ఆదివాసి నాయకులు,నైతం రమేష్ తుడుం దెబ్బ జిల్లా నాయకులు, పేందూర్ ఈశ్వర్, వడ్డీ ఉత్తం పర్ధాన్ సమాజ్ జిల్లా కార్యదర్శి, దేవి దాస్ పర్ధాన్ సమాజ్ బజార్ హత్నూర్ అధ్యక్షులు, మేస్రం నగేష్ పర్ధాన్ సమాజ్ మండల కార్యదర్శి, శిడం ఉత్తమ్ ప్రధాన్ సమాజ్ మండల ఉపాధ్యక్షులు, మేస్రం నామ్ దేవ్ పర్ధాన్ సంఘం మండల నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి) : నెన్నెల మండలం గుండ్ల సోమవారం గ్రామ శివారులో గల వాగుల నుండి ఇసుకను దొంగతనంగా ట్రాక్టర్లలో నింపుకొని పెరిక పల్లి గ్రామంలో డంపింగ్ కోసం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం పెరిక పల్లి గ్రామ శివారులో పట్టుకొని సీజ్ చేసినట్లు తాళ్ల గురిజాల ఎస్సై సిహెచ్.రమేష్ తెలిపారు. వీటిని గుండ్ల సోమవారం గ్రామానికి చెందిన దుగుట కుమార్, తైదల విశ్వనాథ్ లకు చెందినవిగా గుర్తించినట్లు చెప్పారు. వీరిపై కేసులు నమోదు చేశామని ఎస్సై చెప్పారు. వాగుల్లో నుండి ఎవరైనా ఇసుకను అక్రమంగా దొంగిలించి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

- పాల్గొన్న బీజేపీ జాతీయ రాష్ట్ర నాయకులు

నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి : ఉమ్మడి అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల పట్టభద్రుల-టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రాంత ఇన్చార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉమ్మడి జిల్లాల ప్రభారీలకు, కన్వీనర్‌లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన సునీల్ బన్సల్, చంద్రశేఖర్, అలాగే కార్యక్రమానికి హాజరైన నాయకులు రామచంద్ర రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎంపీ నగేష్, ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు. ఈ కార్యక్రమంలో. ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు రామారావ్ పటేల్, పాల్వాయి హరీష్, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాంచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు, బీజేపీ నాయకులు ఇన్చార్జి లు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20 : బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి బలపరిచినటువంటి (కొమురయ్య మరియు అంజిరెడ్డి) ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా భారీ మెజారిటీతో గెలిపించాలని బజార త్నూర్ మండలంలోని జాతర్ల చందు నాయక్ తండ దేగామ తదితర గ్రామాలలో పట్టభద్రులను మరియు ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో, బజారత్నూర్ మండల బిజెపి అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ ఎన్నికల ఇన్చార్జు చెట్ల సుఖ్దేవ్, కొత్త శంకర్ మరియు గాజుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీని పారదర్శకంగా నిర్వహించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి : నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పంపిణి పై పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్లతో కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శకంగా ప్రజా పంపిణి ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. లబ్దిదారులకు రేషన్ బియ్యం, నాణ్యమైన సరుకులు అందించాలని, రేషన్ షాప్ డీలర్లు సరుకులను సక్రమంగా లబ్దిదారులకు అందించడంలో పారదర్శకత పాటించాలని ఆమె అన్నారు. జిల్లా నుండి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని గుర్తించడం జరిగిందని, బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతినెలా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన సమయంలోగా పంపిణి ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. రేషన్ షాపులలో సరుకు నిల్వ, వివరాలకు సంబందించిన రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం గోపాల్, అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

– మొట్టమొదటిగా తల్లి తన బిడ్డకు తెలుగు భాషలో నేర్పేది అమ్మ – మనిషి నిజ జీవితంలో మొదటిగా నేర్చుకునేది మాతృభాష
– తెలుగు భాషలో ఉన్న గొప్పతనం మాధుర్యం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి20: ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయమాతృభాష దినోత్సవ ముమాతృభాష అనగామనిషి తన నిజ జీవితంలోమొట్టమొదటిగా నేర్చుకునే భాష మాతృభాష.తన తల్లి ఓ డిలో బిడ్డకు బడిలో అమ్మ అనే భాషనే ఆ బిడ్డకు మొదటి గురువు. మాతృభాష సహజంగా అబ్బుతుంది అప్రయత్నంగా అలవాటుతుంది. అమ్మ భాష అమృత భాష అమ్మ భాషతో పాటు ఇతర భాషలో నేర్చుకోవడంలో జ్ఞానాన్ని పెంపొందించుకోవడంలో తప్పులేదు కానీ,ఇతర భాషల ప్రభావం మన మాతృభాషలపై పడకుండా చూసుకోవాలి. దేశభాషలందు తెలుగు లెస్స అని అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. తెలుగుభాషలో ఉన్న గొప్పదనం మాధుర్యము ఏ భాషలో ఉండదు.ఈ సువిశాల ప్రపంచంలో దేశాల మధ్య ప్రజల మధ్య సంబంధాలు పెరిగాయి రకరకాల పనుల కోసము విదేశాలకు వెళ్లడం సర్వసాధారణమైపోయింది.అందువల్ల ఇంగ్లీషు అంతర్జాతీయ భాషగా, సర్వాంతర్యామిగా ఆమోదం పొందింది అన్య భాషలను నేర్చుకోవడం తప్పుకాదు కానీ అన్య భాషలో మోజులో పడి అమ్మ భాష అయిన మాతృభాష నిర్లక్ష్యం చేయకూడదు సు సంపన్నమైన మన భాష సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం మన భాష సాంస్కృతులు కాపాడుకోవడం భావితరాల వారికి దీన్ని అందించడము భాష సౌందర్య సంపదను కాపాడటము మనందరి కర్తవ్యం. ఐక్యరాజ్యసమితి ప్రకారం ప్రతి రెండు వారాలకు ఒక భాష అదృశ్యం అదృశ్యం అవుతుంది. ప్రపంచీకరణ కారణంగా మెరుగైన ఉద్యోగ అవకాశాల కోసం విదేశీ భాషలను నేర్చుకోవాలని తొందరపాటు మాతృభాషల అదృశ్యానికి ప్రధానమైన కారణంగా చెప్పవచ్చు. ప్రపంచంలో మాట్లాడే 600 భాషలలో 43% అంతరించిపోతున్నందుకు మనం సిగ్గుపడాలి.ఈ దేశంలో రాష్ట్రంలో కుల గణన కోసం సర్వేలు జరుగుతున్న ఈ తరుణంలో దేశంలో ఉన్న భాషలపై భాష గణనపై కూడా సర్వేలు జరగాలి తద్వారాఅంతరించిపోయేటువంటి భాషలకు ఊపిరి పోసి మరియు కొత్త భాషలను నేర్చుకునే భాషలను బతికించాలి. భారతదేశంలో నిజంగా బహుభాషా సమాజాన్ని నిర్మించడంలో, అభ్యసన ఫలితాలు మెరుగుపరచడంలో మరియు కొత్త భాషలను నేర్చుకునే సామర్థ్యంలో సహాయ పడుతుంది. కొంతమంది భాషావేత్తలు ప్రవాహిని భాష అన్నట్లు భాష చరిత్ర గతిలో మార్పులు చెందుతూ కృత రూపాలను సంతరించు కుంటుంది అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రతి ఏట ఫిబ్రవరి 21న నిర్వహించాలని యునెస్కో 30వసాధారణ సభ 1999 నవంబర్ 17న ప్రకటించింది అప్పటినుండి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మాతృ భాషదినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నారు మాతృభాష గొప్పతనము మాటల్లో చెప్పలేనిది వర్ణించలేనిది భావాలను చేరడానికి సులభమైనటువంటి మార్గం అమ్మ భాష గాంధీ మాతృభాష గురించి మాతృభాషా తృణీకారం మాతృదేవీ తిరస్కారము అని చెప్పాడు.ప్రతి జాతి సంస్కృతి సంప్రదాయాల వికాసానికి మూలము మాతృభాష ప్రపంచీకరణ నేపథ్యంలో భాష వికాసం పెరిగింది అయితే అన్య భాషలు నేర్చుకోవడం తప్పులేదు కానీ వాటి ప్రభావం మన మాతృ భాషల మీద పడకుండా జాగ్రత్తపడాలిమాతృభాషతోనే జాతి సాంస్కృతిక సంపద వెలుకొనుతుంది ప్రపంచవ్యాప్తంగా వేలాది భాషలు ఉన్నప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషల ఉనికి ప్రమాదకరంలో పడి ఆందోళన కలిగించే అంశము మాతృ భాష కోసం బెంగాలీయువకులు ఆత్మ బలిదానము రగిలించిన ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగి మన భాషను కాపాడుకోవాలి. చిన్న పెద్ద భాషలన్నింటి నీపరిరక్షించు కోవాలని భాష సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవాలని తద్వారా జీవన వైవిధ్యాన్ని కాపాడుకోగలము అని యూనెస్కో చెప్పింది అంతేగాక బౌభాష విధానాన్ని ప్రోత్సహించి అది విశాల దృష్టిని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని యూనిస్కో ప్రకటించింది.అయితే మాతృ భాషను కాపాడుకుంటూనే దాని ద్వారా మిగిలిన భాషల్ని నేర్చుకోవడం వల్ల అనంత విజ్ఞానాన్ని పొందటము సరైన మార్గము అని యూనేస్కో అభిప్రాయపడింది. భాషా సాంస్కృతి క వైవిధ్యం కాపాడుకోవడం, బహుభాషల ప్రభావాన్ని ప్రోత్సహించడం శాస్త్రీయ దృక్పథం పెంపొందించు కోవడం అంతరించిపోతున్న భాషలను గుర్తించి కాపాడుకోవడం మౌఖిక భాషలకు అక్షర రూపం కల్పించడం పాలన భాషగా ప్రజలు మాట్లాడే భాషను పెట్టడం భాషకు అనుబంధంగా ఉన్న మండలి కాలాన్ని ప్రోత్సహించడము ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగు భాష వాడుక భాషలోనే జరగడం ఇవన్నీ ప్రభుత్వము ముందున్న సవాల్,ప్రభుత్వము తెలుగు భాష అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిరంతర చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని భాషావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

మిర్చి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జికే ఈదన్న

అలంపూర్, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి) : మిర్చి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. గురువారం అల్లంపూర్ మండలంలోని క్యాతూర్ గ్రామంలో రైతులతో కలిసి ఎండుమిర్చి పంటను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండుమిర్చి పంట నిల్వ చేసుకోవడానికి గోదాములు లేక, స్థానికంగా అమ్మేందుకు మార్కెట్ సదుపాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లిన సరైన ధర అందక ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు పంటను అమ్మి తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు పంట పెట్టుబడులు కూడా రావడం లేదని అన్నారు.ఎండుమిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులను మరింత అప్పులపాలు చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై కపట ప్రేమను చూపుతున్నాయని విమర్శించారు.పసుపు బోర్డు మాదిరిగా ఎండుమిర్చికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వమే రైతుల నుండి నేరుగా ఎండుమిర్చిని క్వింటాల్ కు రూ.25 వేల నిర్ధారించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి కొనుగోలు చేసేందుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని, లేనిచో గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎండుమిర్చి రైతులను సమీకరించి వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు రాఘవరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగారు రఫీ, రైతు సంఘం మండల నాయకుడు గణేష్, రైతులు రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, నరేష్, శ్రీనివాసులు, గణేష్, తిరుపతయ్య, బాలేశ్వర్ గౌడ్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు

ఏర్పాట్లను పరిశీలించిన మల్టీజోన్ -2 ఐజీపీ సత్యనారాయణ ఐపీఎస్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి20: నారాయణపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా గురువారం రోజు మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ ఐపీఎస్ జోగులాంబ జూన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నారాయణపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎలిప్యాడ్ నుండి పెట్రోల్ బంకు వరకు అక్కడి నుండి మెడికల్ కాలేజ్ వరకు రూట్ బందోబస్తును పరిశీలించారు.విఐపి కాన్వాయ్ వెళ్లే సమయం లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ మీటింగ్కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహబూబ్నగర్ మరికల్ దేవరకద్ర నుండి వచ్చే వారికి అప్పక్పల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కు రైట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మరియు నారాయణపేట మక్తల్ నుండి పబ్లిక్ మీటింగ్ వచ్చే వారికి అప్పగిపల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కి లెఫ్ట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పబ్లిక్ మీటింగ్కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఢిల్లీ సీఎంగా నాల్గవ మహిళ రేఖ గుప్తా

– హర్షం వ్యక్తం చేసిన బిజెపి మహిళా

జడ్చర్ల : ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) ఢిల్లీ పీఠంపై మహిళా శక్తి రేఖ గుప్తాని ముఖ్యమంత్రిగా నియమించి నందుకుగాను మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సాహితి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ..ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారి శక్తికి రేఖాగుప్త కు అభినందనలు తెలిపారు. ఆమె క్రమశిక్షణ, ముక్కుసూటిగా ఉంటారని, అకుంఠిత దీక్ష , ఆకింతభావముతో ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతతో పని చేసే తత్వం అని కొనియాడారు. మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికై ఈరోజు ఢిల్లీ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం ఆమె అసామాన్య ప్రతిభకు నిదర్శనమన్నారు. బిజెపిలో సీనియర్ జూనియర్ పేచీలుండవు, వారసత్వపు హక్కులు ప్రధాన్యతలుండవని , ఎవరు పనిచేస్తున్నారు! ఎవరుపనిచేస్తారు! అని చూస్తారనడానికి ఇదే ఒక నిదర్శనం అన్నారు. ప్రపంచంలోనే నెం.1 రాజకీయపార్టి భారతీయ జనతా పార్టీ అని, ఆమె ఎంపిక వారసత్వం కాదు, జవసత్వం అని చెప్పారు. 50ఏళ్ల వయస్సున్న ఆమె తొలిసారి ఎమ్మెల్యే షాలిమార్ బాగ్ నుంచి ఎన్నికైందన్నారు. రేఖ గుప్తా ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనియన్ (%ణఖాఖ%) జనరల్ సెక్రెటరీగా, అధ్యక్షురాలిగా, ఏబీవీపీ ఫుల్ టైమ్ కార్యకర్తగా కొనసాగుతూ న్యాయవిద్య చదువుకుంది . ఢిల్లీలో రెండు సార్లు కౌన్సిలర్%%% తరువాత మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు%%% పార్టీ ఢిల్లీ విభాగం ప్రధాన కార్యదర్శి కూడా%%% ఒకసారి ఢిల్లీ మేయర్ అభ్యర్థిగానూ పోటీపడి నేడు ఢిల్లీ నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మహిళా జాతికే గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

జీవిత బీమా సంస్థలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

– జీవిత బీమా సంస్థలో క్లాస్ త్రీ ఫోర్‌లో ఉన్నవారికి రిక్రూమెంట్ వెంటనే చేయాలి
– భారతదేశమంతటా 42 కోట్ల మంది పాలసీదారులు ఉన్నారు

గద్వాల(ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 20: ఆలిండియా ఇన్సూరెన్స్ఎంప్లాయిస్అసోసియేషన్ లో ఒకటి భారతీయ జీవితబీమా సంస్థలో క్లాస్ త్రి ఫోర్ ఉద్యోగాల ఖాళీల భర్తీ కొరకై వెంటనే రిక్రూట్మెంట్ చేపట్టాలని,అదేవిధంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ఎంప్లాయిస్అసోసియేషన్ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని రెండు డిమాండ్లతో ఎల్ఐసిలోని ఉద్యోగస్తులు అందరూ గురువారం రోజు ఒక గంట పాటు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ.. ఈనెల11వ తేదీన సీఈవో పేరిట దేశంలోని అన్ని శాఖలలోనూ,అన్ని కార్యాల యాలలోనూ వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ యాజమాన్యంనుండి ఎలాంటి స్పందన కనబడలేదు.ఈ నేపథ్యంలో గురువారం రోజు మధ్యాహ్నం గద్వాల ఎల్ఐసి ఉద్యోగులు సమ్మెలో పాల్గొని నినాదాలు చేశారు.భారతదేశంలో ఉన్నటువంటి ఎల్ఐసి లోని 8 జోనల్ ఆఫీసుల ముందు, 113 డివిజనల్ ఆఫీసులో ముందు,2048 బ్రాంచ్ ఆఫీస్ లో ముందు వన్ అవర్ వాక్ అవుట్ స్ట్రైక్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 100% క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.ముఖ్యంగా 2012 నుండి ఇప్పటిదాకా క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగుల నియామకాలు లేవు అంతేకాకుండా 2017 నుండి 2024 మధ్యకాలంలో 15వేల మంది ఉద్యోగులు పదవి విరమణ పొందినారు. ముందు ముందు ఇంకో నాలుగు ఐదు సంవత్సరాలలో మిగిలినటువంటి ఉద్యోగులలో 50% ఉద్యోగస్తులు పదవి విరమణ పొందుతున్నారు అప్పటికి ఎల్ఐసిలో క్లాసిక్లాస్పూర్ ఉద్యోగులు 25 వేల నుండి 30 వేల మధ్యలో ఉద్యోగులు మిగులుతారు. భారతదేశమంతటా ఎల్ఐసి పాలసీదారులు దాదాపుగా 42 కోట్ల పాలసీదారులు ఉన్నారు ఈ42 కోట్ల పాలసీదారులకు సర్వీస్ చేయడానికి 30 వేల మంది ఉద్యోగస్తులు మాత్రమే మిగులుతారు ఏరకంగా సర్వీసు చేయగలరు పదవిలో ఉన్నటువంటి అధిక ఒత్తిడి వల్ల మానసికంగా కృంగి పోతారు కాబట్టి తక్షణమే మేనేజ్మెంట్ క్లాస్ త్రీ మరియు క్లాస్ ఫోరనియామకాలు జరపాలని బంగి రంగారావు మాట్లాడడం జరిగింది.ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్కు గుర్తింపు లేకపోవడం వల్ల బైపాక్షిక చర్చలు అధికారికంగా జరగట్లేదు. వేతన సవరణ వంటి ఆర్థిక ప్రయోజనాలను ఏఐఈఎనేర్పుతో, ఓర్పుతో అత్యధికంగా సాధిస్తున్న సంస్థకు సంబంధించిన విషయాలను సహాయతుకంగా చర్చించడానికి యజమాన్యం వెనుకాడుతుంది. చర్చలో ఎవరు పాల్గొనాల్లో కూడా ముందస్తు షరతులు పెడుతుంది. ఇది పారిశ్రామిక ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది. ఈ సంవత్సరము జనవరి 20వ తారీకున ఎఐఐఇ సంస్థ అభివృద్ధి లక్ష్యంగా ఎంఏడి మిలీనియం డే సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఏఐఐఈఏ యూనిట్ల చొరవ తీసుకోవడం వల్లే ఆరు లక్షల పాలసీలు మరియు పదకొండు వందల కోట్ల రూపాయల పైబడి ప్రీమియంను ఎల్ఐసి సంస్థ సేకరించగలిగింది. అదే ఏఐఐఈ ఏకన్నేర్ర చేస్తే ఎలా ఉంటుందో గురువారం ఒక గంట జరిగే సమ్మె టీజర్ లాంటిది మాత్రమే. ఏఐఐఈఏ చాలా పద్ధతిగల సంఘం.కొన్ని సంఘాలు కోపంతో పోరాడుతాయి లేకపోతే బాల ప్రదర్శనచేయడానికి పోరాడుతాయి కానీ ఏఐ ఐఈఏ అలా కాదు చాలా శ్రద్ధగా పోరాటం చేస్తుంది. ఏదో ఒక గోడ కడుతున్నట్లు ఒక గులాబీ మొక్కకు అంటూ కడుతున్నట్లు చాలా జాగ్రత్తగా పద్ధతిగా పోరాడుతుంది అని భంగి రంగారావుతెలియజేశారు అటు ఎల్ఐసి సంస్థ ప్రయోజనాలు ఇటు ఉద్యోగుల బాగోగులు రెండు కండ్లుగా సమానంగా చూసే సంఘం భారతదేశంలో ఏదైనా ఉంది అంటే అది ఏకైక ఏఐఐఈఏ సంగం అట్టి సంఘానికి గుర్తింపు ఇవ్వాలని మేనేజ్మెంట్ను కోరినారు.1996 ఎల్ఐసి సంస్థలో నియామకము నోటిఫికేషన్ హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ ప్రకారం ఎల్ఐసిలో జాయిన్ అయిన ఉద్యోగస్తులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంఎస్ నెంబర్ 57 తక్షణమే అమలు చేసి 1995 పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఇప్పటికీ అనేక దఫాలుగా యజమాన్యంను డిమాండ్ చేయడం జరిగింది కానీ కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో మేనేజ్మెంట్ నడుస్తూ వస్తుంది కాబట్టి మేనేజ్మెంట్ తక్షణమే ఓల్డ్ పెన్షన్స్ కీమును తీసుకురావాలని రంగారావుగా కోరినారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ముందు ముందు ఏఐఐ ఈఏ ఇచ్చేటువంటి పిలుపుతో ధర్నాలకు వెళ్లడానికి కూడా వెనకాడమని మేనేజ్మెంట్ కు తెలియజేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి భంగి రంగారావు ప్రెసిడెంట్ సూరజ్, పద్మావతి, రంగయ్య, చంద్రశేఖర్, నర్సింగ్, రాఘవేంద్ర, మల్లికార్జున్, సుదర్శన్, శివశంకర్, కృష్ణ చైతన్య, శైలేష్, లక్ష్మీకాంత్, ప్రవీణ్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

– రైతులతో కలిసి బీజేపీ నాయకులు ధర్నా
–ఏవోకు వినతిపత్రం సమర్పణ

అడ్డాకుల. ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని బిజెపి మండల నాయకులు ఆరోపించారు. గురువారం రైతులతో కలిసి అడ్డాకుల మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వలేదని, రైతు బంధు ఎకరాలకు 15 వేల రూపాయలు ఇస్తామని మోసం చేసిందని గుర్తు చేశారు. చాలామంది రైతులకు రైతు బంధు సాయం అందక వ్యవసాయ అధికారి, మండల రెవెన్యూ అధికారుల కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి రైతులతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గట్టు మల్లేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొక్కల పల్లి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కందూరు రమేష్, నాయకులు పిల్లి సూర్యనారాయణ, చెన్న గౌడ్, బుచ్చన్న యాదవ్, రాంబాబు, చెన్నకేశవులు, అశోక్ రెడ్డి, సుందరయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, రాజేష్ రెడ్డి, మల్లికార్జున్ , ధర్మారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవిందు, రాజేందర్, కృష్ణ యాదవ్, రాఘవ రెడ్డి, బాలస్వామి, గోవిందు, పికలమ్మ, హరికృష్ణ, నాగరాజు, శివ, రవి, రవీందర్ చారి, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం

ఇచ్చిన పెద్ద ప్రజలు, కుంట వీధి ప్రజ

32,33, వార్డులలో కొత్తగా కాంప్లెక్స్ నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 20: జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలో 32,33, వార్డులలో కొత్తగా నిర్మిస్తున్న కాంప్లెక్స్ వారిపై చర్యలు తీసుకోవాలని వార్డులకు సంబంధించిన ప్రజలు గద్వాల మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. గత వారం నుండి నిర్మిస్తున్న తేరి మైదానం, పెద్ద అగ్రహారం కుంట వీధికి పోయే ముఖద్వారంలకు మట్టి కుప్పలు విడచడంతో అటువీధులకు వెళ్లే ప్రజలకు ఇబ్బందులు కలుగుతూ ఉంది,ఇట్టి విషయంపై కాంప్లెక్స్ కడుతున్న వ్యక్తులకు తెలిపినప్పటికీ ఏమాత్రం పడచెవిన పెట్టడం లేదు, మరియు అంత మాత్రమే కాకుండా అక్రమంగా కొన్ని ప్రభుత్వ స్థలాలలో డ్రైనేజీ మీద అక్రమగా నిర్మించడంజరుగుతుంది.ఇటు విషయాలపై తగు విచారణ చేపట్టి ఎక్కడెక్కడ అయితే వీధి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారో చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము.

నేడు ముఖ్యమంత్రి

పర్యటనను విజయవంతం చేయండి

– పీఎసీఎస్ చైర్మన్ నర్సిములు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి20: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం రోజు నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి, బొమ్రాస్ సెట్ మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ జాతరకు వస్తున్నారు.అదేవిధంగా కోడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి వస్తున్నారు. నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం తెలపడానికి భారీ ఎత్తున అభిమానులు తరలి రావాలని మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూళ్ళ నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖను కలిసిన సీపీఐ మ్మెల్యే న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు

– గద్వాల జిల్లాలో పారిశుద్ధ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకునే నాధుడే లేడు
– పారిశుద్ధ కార్మికులకు 6 నెలల వరకు జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు
– ప్రతి కార్మికునికి 19500 వేతనాలు ఇవ్వాలి

గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 20: హైదరాబాద్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన, సిపిఐ, మ్మెల్యేన్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు అనంతరం వారు మాట్లా డుతూ.. జోగులబ గద్వాల జిల్లాలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్య లను వివరి ంచడం జరిగింది. ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్లకు దాదాపుగా ఒకటి నుండి ఆరు నెలల వరకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది ప్రతి నెల 5వతారీఖు లోపు జీతాలు ఇవ్వాలని కోరడమైనది, జీవో నెంబర్ 60 ప్రకారం వేత్తనాలు ఇవ్వాలని అలాగే నెలకు 19.500 జీతాలు ఇవ్వాలని కోరారు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు.



అంగడి స్థలాన్ని కాపాడండి

హసన్ పర్తి, ఫిబ్రవరి-20(ప్రజాజ్యోతి): హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురవుతున్న అంగడి స్థలాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు గురువారం ఆందోళన చేపట్టారు. ఎల్లాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 316లో సుమారు 4.15 గుంటల భూమి ఉంది.అట్టి భూమిని 1981లో అప్పటి గ్రామ సర్పంచ్ పాడి చంద్రారెడ్డి గ్రామ పంచాయితీ అవసరాల నిమిత్తం కొనుగోలు చేసినారు. అట్టి భూమిలో అప్పుడు ప్రజల అవసరాల కోసం అంగడి ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమేణా సంత ఆగిపోయింది.1988 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ గోలి రామకృష్ణ రెడ్డి అప్పటి మంత్రి రంగారావు సహకారంతో ఎల్లాపూర్ గ్రామానికి పశువుల దవాఖాన కోసం అంగడి భూమిలో నుండి కొంత భూమిని అప్పటి పాలక వర్గం తీర్మానం చేసి కొంత స్థలాన్ని దవాఖాన కోసం కేటాయించడం జరిగింది. అందులో ప్రజల త్రాగు నీటి అవసరాల కోసం మంచినీటి బావిని కూడా తవ్వించడం జరిగింది. తదుపరి రంగారావు సహకారంతో గ్రామ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హసన్ పర్తి గ్రామానికి వెళ్లి చదువుకుంటున్నారని గ్రహించి,ఎల్లాపూర్ కు ఉన్నత పాఠశాలను మంజూరు చేయించారు.అందుకు గానూ అట స్థలం కోసం ఇందులో నుండి కొంత భూమి కేటాయించడం జరిగింది. రెవెన్యూ రికార్డులలో కూడా అంగడి భూమి స్థలం గ్రామ పంచాయతీ అని నమోదు అయినది.

గ్రామ ప్రజల పాలిట శాపంగా మారిన ధరణి వ్యవస్థ : కాలక్రమేణా ధరణి గ్రామ ప్రజల పాలిట శాపంగా మారింది. రెవిన్యూ రికార్డుకు సంబందించి ధరణిలో పాతవారు పట్టా కాలంలోని రావడంతో కబ్జాదారుల పాలిట వరంగా మారింది. ఇందుకుగాను అధికారులు లంచాలకు కక్కుర్తిపడి వారికి కొత్త పాసు బుక్కులు జారీ చేయడం జరిగింది. ఇట్టి విషయమై పలు మార్లు జిల్లా ఉన్నత అధికారులకు, హసన్ పర్తి తహసీల్దార్ కు,కలెక్టర్ కు కూడా వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఇది ఇలాఉండగా ప్రభుత్వ భూములు కాపాడవలసిన తహసీల్దార్ ఇట్టి భూమిని నాలా కాన్వార్మిన్ చేయడం ఎంత వరకు సబబు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇలా అక్రమ సంపాదన కోసం ఎంతటి పని చేయడానికి ఐనా వెనుకాడని అధికారిపై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అక్రమంగా జారీ చేసిన పాస్ బుక్కులు రద్దు చేసి అంగడి భూమిని ప్రజలకు అప్పగించాలని గ్రామ ప్రజలు కోరారు.రెండు మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్ స్పందించకుంటే తహసీల్దార్ ఆఫీస్,ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాలికకు ఆర్థిక సహాయాన్ని అందించిన మరిపెడ యాదవ సంఘం

మరిపెడ,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి) మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరఫున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్, రేఖ రమేష్ యాదవ్,కలంచెర్ల వెంకన్న యాదవ్,ఉడుగుల రాజు యాదవ్,మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్, మట్టిపల్లి సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలి: కమిషనర్

నర్సంపేట/ప్రజాజ్యోతి: నర్సంపేట పురపాలక సంఘం కమిషనర్ జొనా ఆదేశాల అనుసారంముగా టి సంపత్ మేనేజర్ అధ్యక్షతన పురపాలక సంఘం కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేయనైనది. టి. సంపత్ మేనేజర్, నాగరాజు సానిటరీ ఇన్స్పెక్టర్ ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణంలోని వార్డులలో ఇంటి పన్నులు, నీట్టి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వంద శాతం వసూలు చేయాలని వ్యాపారం చేసే వాళ్ళందరూ కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని 24 వాణిజ్య వ్యాపారస్తులు అందరికీ తెలియపరచగలరు అని వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ కు తెలియపరుచనైనది. ఇట్టి విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన మీ పైన శాఖపరమైన చర్యలు తీసుకోనబడును అని తెలిపినారు. అదేవిధంగా పురపాలక సంఘం పరిదిలో గల 24 వార్డులలో వేసవి కాల దృష్ట్యా నీటి సరఫరా పైపాటర్ పైప్ లైన్, చేతి పంపు, మంచినీటి బావి లను పర్యవేక్షణలో భాగంగాముగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్ తనిఖీ చేపట్టడం జరిగినది. ఇట్టి పర్యవేక్షణలో భాగంగాముగా వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్య ల పైన 24 వార్డులలో పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నల్లా కనెక్షన్స్ ద్వారా వచ్చు వాటర్ రోజు తప్పి రోజు. నీటి సరఫరా చేయవలెను అని పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏదైనా నీటి సమస్య ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని మరియు వాటర్ ఇన్చార్జి, వర్క్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్ మరియు లిఖేజీ సిబ్బంది లకు తెలియపరచడ మైనది. ఇట్టి విషయంలో ఎలాంటి అలసత్వం వహించిన మీ పైన శాఖపరమైన చర్యలు తీసుకోనబడును అని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ మరియు పురపాలక సంఘం సమస్త సిబ్బంది పాల్గొనడం జరిగింది.

మహిళల ఆర్థిక అభివృద్ధికి నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు

* హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

దామెర, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లలోని సాగునీటి పారుదల శాఖకు సంబంధించిన పాత భవనాలు ఖాళీగా ఉండటంతో అందులో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖ సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించే విధంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ఇరిగేషన్ కు చెందిన పాత భవనాలకు మరమ్మతు పనులతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, విద్యుత్తు, లైటింగ్, పెయింటింగ్, తదితర పనులు పూర్తి చేసినట్లయితే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం తో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చేందుకు పరిశీలించినట్లు తెలిపారు. వి- హబ్ , పరిశ్రమలు, ఐటి శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జనపనార (జ్యూట్) సంచుల తయారీ, ఇతర జ్యూట్ ఉత్పత్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు, మహిళలకు మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు అల్లికలు, మగ్గం, రెడీమేడ్ దుస్తుల తయారీ, కంప్యూటర్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఏర్పాటు చేయలి

మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్

భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) ఇసుక అక్రమ రవాణా నిరంతరం నిఘ ఏర్పాటు చేయాలని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ అన్నారు.గురువారం మహాదేవ పూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎల్కేశ్వరం, అన్నారం, పలుగుల,పూసుకు పల్లి, ముద్దుల పల్లి లలో ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24/7 ఇసుక కోసం ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 24/7 ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఇసుక కొరత లేకుండా బుకింగ్ చేయడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఆయా ఏరియాల్లో ఇసుక స్టాకు, గోదావరిలో ఇసుక తీయు విధానాన్ని పరిశీలించారు. స్టాకు పాయింట్, రీచ్ లకు వచ్చు వాహనాలు,లోడింగ్ తో వెళ్ళు మార్గాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయడానికి సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇసుక రవాణా, లభ్యతపై కఠినమైన నిఘాతో అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. వాహనాలు రద్దీ నియంత్రణకు, నిలిపి ఉంచకుండా వాహనాలు నియంత్రణ చేసేందుకు ఆన్లైన్ బుకింగ్ ప్రకారం.క్రమపద్ధతిలో వాహనాలు రీచ్ కు వచ్చే విధముగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెకింగ్ పాయింట్ ఏర్పాటు ద్వారా నిశిత పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజి ఎంఐడిసి విసి అండ్ ఎండి సుశీల్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీఎస్ఎం ఐడిసి పిఓ రంగారెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, తహసీల్దార్ ప్రఫుల్ద రాథోడ్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజలింగమూర్తి హత్య వెనుక కుట్ర దారులు కేటీఆర్, గండ్ర వెంకట రమణారెడ్డిలే

* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అకుతోట కుమారస్వామి

మొగుళ్లపల్లి ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగు బాటు వ్యవహారంపై కోర్టులో న్యాయపోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్త, మాజీ కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగ మూర్తి దారుణ హత్య కేసు వెనుక మాజీ మంత్రి కేటీఆర్, మాజీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిలే ఉన్నారని మొగుళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అండతోనే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరులు హరిబాబు, సంజీవ్, రవి తదితరులు కలిసి ఈ హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నప్పటికీ..నేనేం తప్పు చేయలేదని గండ్ర వెంకట రమణారెడ్డి పలికే నీతులు ప్రజానీకం అసహ్యించుకుంటున్నారన్నారు. రాజలింగమూర్తి హత్య అత్యంత దారుణమైనదిగా ఆయన అభివర్ణించారు. గండ్ర వెంకటరమణారెడ్డికి ఆస్తులు ఎన్ని ఉన్నా.. న్యాయపరంగా పోరాడాలే తప్ప..ఒక్క బీసీ నేతను హత్య చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ హత్య ఉదాంతాన్ని బీసీ సమాజమంతా గ్రహించి..అధికారం కోసం బీసీలను హతమార్చిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి భరతం పట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్‌కు సన్మానం

* సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు..
* మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆశీర్వాదం..

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) నూతనంగా హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినటువంటి ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గొర్రె మహేందర్ ను సన్మానించిన సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మరియు ఇతర నాయకులు ఈ సందర్భంగా సింగిల్ విండో మాజీ చైర్మన్ మాట్లాడుతూ.ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ చిన్న వయసులోనే అధికారం లేని సమయంలో పార్టీ కష్ట కాలంలో అధినాయకత్వము ఇచ్చినటువంటి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తన సొంత డబ్బులతో కార్యక్రమాలు చేయడంలో ముందుండేవాడని అన్నారు అధికారం వచ్చిన తర్వాత నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి పదవి బాధ్యతలు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీకి తప్ప ఇతర పార్టీలో లేదని అందుకు నిదర్శనం ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ నిదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంకూరి యాదగిరి, మాటూరు సారయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల యువరాజ్, కడారి సురేందర్, కడారి అశోక్, కడారి కిరణ్, బిఆర్ఎస్ నాయకులు అంబాల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు,

ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుకినే సంతాజికి ఘన సన్మానం..

* టిఆర్ఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్..

ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్ లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తి వచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడిన కార్యదక్షుడు సంతాజి అని కొనియాడారు.సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆరే సంక్షేమ సంఘం నాయకులు ఆకాంక్షించారు.సన్మాన కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు,అంబిరు శ్రీనివాస్, హింగే రవీందర్, ఎనకమూరి బిక్షపతి, బూర్గుల రామారావు,కరట్లపల్లి నగేష్,కదం రాజు,బిజెపి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తీ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం వరంగల్ హైవేపై గుంతలు పూడ్చిన వర్ధన్నపేట పోలీసులు

వర్ధన్నపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట మండలం కట్రాల గ్రామంలో ప్రధాన రహదారిపై గుంతలు పోలీసులచే స్థానికులు పూడ్చారు ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై లోతైన గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్న నేపథ్యంలో గమనించిన వర్ధన్నపేట పోలీసులు స్థానికులచే గుంతలను పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు స్థానిక సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మిత్రుని మరణం.. స్నేహితుల ఆర్థిక సహాయం

నర్సంపేట/ప్రజాజ్యోతి 2004 -2005 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం మంద రవి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం వారి యొక్క దహన సంస్కారాలకు 33500 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందిన మంద రవి దహన సంస్కారాలకు చేయూతన అందించిన 2004-05 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల బృందంఈరోజు ఉదయం మంద రవి పరమానందించినారు అది తెలుసుకున్న టువంటి వారి యొక్క మిత్ర బృందం వెళ్లి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి. దహన సంస్కరాలు చేయడానికి మంద రవి కుటుంబం ఆర్థిక పరిస్థితిని గుర్తించి. విద్యార్థుల నుండి గురువుల నుండి. సేకరణ చేసిన 33500 రూపాయలు . వారి యొక్క కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి ఫ్రెండ్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ కే నాగార్జున ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శిగూడూరు సందీప్ . ఫ్రెండ్స్ అసోసియేషన్ కోశాధికారి ఆర్ హరీష్ .ఎం రాజు, బి జగదీష్ ఎస్ రామకృష్ణ, కమ్మంపాటి కిరణ్, రుద్రోజు నరేష్,దండు వెంకన్న, అశోక్, కార్తీక్,కృష్ణ, కపిల్ తదితరులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

కాంగ్రెస్ మండల నాయకులు ఖబర్దార్

* బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మహమ్మద్ అక్రమ్

టేకుమట్ల ఫిబ్రవరి 20 ప్రజాజ్యోతి న్యూస్ టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మహమ్మద్ అక్రమ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం టేకుమట్ల టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి అనిల్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం బిఆర్ఎస్ నాయకులనువిమర్శించే స్థాయిమీకులేదు గ్రామాలల్లో ప్రజలకు సేవచేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉంది అని మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్రమ్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్ లేకుంటే గతంలో మీ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరేవడా ఎవరు ఎలాంటి వారనేది మండల ప్రజలు గమనిస్తున్నారు. ఏంపేడు,బోర్నపల్లి గ్రామాలలో మీ నాయకుని ప్రవర్తనకు దేహశుద్ధి చేసింది గుర్తుందా అలాగే మండల కేంద్రంలో మహిళతో దెబ్బలు తిన్నది మర్చిపోయారా అట్లాంటి నాయకుని నాయకత్వంలో మీరు నాయకులయ్యారా చెప్పుకోడానికి సిగ్గు ఉండాలి.ఎమ్మెల్యేను గెలిపించే స్థాయి మీ నాయకునిదా అయితే ఇసుక దందా చేయమన్నారా. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పై బిఆర్ఎస్ కార్యకర్తలపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్. కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి15 నెలలు గడుస్తున్న ఏ ఒక్క వర్గానికి ఏ ఒక్క కులానికి ఇచ్చిన హామీలల్లో ఏది ఒకటి సంపూర్ణంగా పూర్తి చేయలేదు. తెలంగాణ ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. చేతగాని హామీలు ఇచ్చిన మిమ్ములను రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రెడ్డి రాజుల రాజు,బోండ్ల ప్రభాకర్, బందెల శ్రావణ్,గొల్లపల్లి జగదీష్ గౌడ్,సట్ల శ్రీధర్,శ్రీపతి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

నకిరేకల్ ఫిబ్రవరి 20: (ప్రజా జ్యోతి)
నకిరేకల్ పట్టణంలోని 7వ వార్డు లో గల బాబాసాహెబ్ గూడెంలో హిందూ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, బోనాల పండుగ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 7:30 గంటలకు విఘ్నేశ్వర పూజ, యాగశాల పూజ ప్రవేశం, కలశ స్థాపన కార్యక్రమం

నిర్వహించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించిన అగ్ని ప్రతిష్ట, గణపతి లక్ష్మీ, గణపతి హెూమం, మూల మంత్ర హెూమాల్లో పలువురు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ తమ ఇంటి నుండి నీళ్ల బిందెలు తెచ్చి అమ్మవారికి మహాన్నపనం సమర్పించారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు, అనంతరం 1:30 కు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

విద్యార్థులకు అందించే పోషక ఆహారాలపై తల్లులకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించిన ప్రెసిడెన్సీ పాఠశాల యాజమాన్యం

భువనగిరి,ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని,వడాయి గూడెం లోని ప్రెసిడెన్సీ హై స్కూల్, మరియు,చాడ ముత్తి రెడ్డి గూడెంలోని మానస విద్యా, మందిర్ పాఠశాల లో తల్లుల కొరకు అంజలి గుప్తా ఆధ్వర్యంలోని ఎన్జీవో బిబిఎఫ్ నిర్వహించిన మాస్టర్ చెఫ్ కాంటెస్ట్ లో తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు. ఈసందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి,మాట్లాడుతూ మంటతో పని లేకుండా ఎలక్ట్రిసిటీతో పనిలేకుండా పిల్లలకి ఎలాంటి న్యూట్రీషి యస్ ఫుడ్ ప్రిపేర్ చేయవచ్చో, తెలియజే యడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చామని తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి అకడమిక్,డీన్ వెంకట్ ప్రిన్సిపల్ నాగేశ్వర ప్రసాద్ ఇన్చార్జి కిరణ్ కుమార్ మిగతా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతాలు అవసరమే

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్

ఆలేరు ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి),: భవిష్యత్తు దృష్ట్యా ప్రతి విద్యార్థికి బ్యాంకు ఖాతాలు అవసరమేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు బ్రాంచ్ మేనేజర్ యాగతీల చంద్రశేఖర్ అన్నారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి

ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన బ్యాంకు ఖాతాల ఓపెనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు చాలా అవసరమని, ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరికి అకౌంట్లు ముఖ్యమని, ఆర్థికపరమైన లావాదేవీలు లిక్విడ్ క్యాష్ రూపంలో కాకుండా బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయడం వలన బ్యాంకు ఖాతాలు తప్పనిసరి అయిందని, ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్లు, ప్రోత్సాహక నగదును నేరుగా విద్యార్థి ఖాతాలో వేస్తున్నందున తమ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖాతాలు అందజేస్తున్నామని తెలిపారు. తమ బ్యాంకు ద్వారా విద్యార్థులకు విద్యాపరమైన రుణాలతో పాటు, ఉన్నత చదువులకు, విదేశీ విద్యకు రుణాలు అందిస్తున్నట్లు, భవిష్యత్తులో విద్యార్థులకు ఈ ఖాదర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రావుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకు అకౌంట్ ఇవ్వడానికి సహకరిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు బ్రాంచ్ మేనేజర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, కస్టమర్ సర్వీస్ పాయింట్ ఇన్చార్జి రామ్మోహన్, ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య, పసుపులేటి నరేంద్ర స్వామి, జై సైదులు, ఆర్ సైదులు, సత్యనారాయణ, శంకర్ రెడ్డి, శ్రీధర్, మల్లేశం, స్వర్ణలత, సుజారాణి, జ్ఞాన ప్రసూన, రాధిక తదితరులు ఉన్నారు.

రాష్ట్ర క్రీడలకు బయలుదేరిన జిల్లా కబడ్డీ క్రీడాకారులు

ఆలేరు, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ పట్టణంలో జరిగే సబ్ జూనియర్ బాలబాలికల 34వ రాష్ట్ర కబడ్డీ పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నుండి క్రీడాకారులు బయలుదేరారు. ఈ సందర్భంగా వికారాబాద్ కు వెళ్తున్న క్రీడాకారులకు స్థానిక ఎస్సై రజనీకర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వీడ్కోలు

పలికారు. వికారాబాద్ కు వెళ్తున్న క్రీడాకారులకు పూలేపాక అశోక్ దుస్తులు, రవాణా ఖర్చులు సైదాపురం సిద్ధారెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరించిన దాతలకు, అతిథులకు, క్రీడాకారులకు, కోచ్ మేనేజర్ లకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, కోశాధికారి గంధ మల్ల కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మాదాని జోసెఫ్, కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి చిందం విజయ్, పూల చంద్రకుమార్, యాట సందీప్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు అనిఫ్, పిడి వరలక్ష్మి, బాలికల కోచ్ సాత్విక, మాజీ ఎంపీటీసీ ఆనంద్, బలరాం తదితరులు ఉన్నారు.

ఒకరితో ప్రేమ.. మరొకరితో పెళ్లి

అమ్మాయిలతో గిల్లి కజ్జాలాడిన పోలీస్ కానిస్టేబుల్
ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం

తుంగతుర్తి, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి)
గత మూడు సంవత్సరాల నుంచి తనను ప్రేమించి తాను లేకుంటే జీవించలేనని ఎన్నెన్నో మాయమాటలు చెప్పి.. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మని... మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇది తెలిసిన ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. యువతి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని తన వెంటపడి నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి ప్రేమించినట్లు చెప్పాడు.నేపథ్యంలో అప్పటి నుండి ఒకరికి ఒకరు చూడకుండా ఉండలేకపోయారు. యువతిని

పలుమార్లు నాగరాజుతో మనం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అనగా ఇప్పుడెందుకు తొందర నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా కొన్ని డబ్బులు ఖర్చయితాయి అని చెప్పి తన దగ్గరి నుంచి డబ్బులు తీసుకొని ఉద్యోగం

ఇక్కించకపోగా కొన్ని రోజులు ఆగమని యువతిని మభ్యపెడుతూ వచ్చాడన్నారు. తీరా ఆ యువకుడు వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తోంది. తమకు న్యాయం చేయాలని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ఛలో హైదరాబాద్

సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

నకిరేకల్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు

చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి గురువారం నకిరేకల్ పట్టణం నుండి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు.
ఈసందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి లు మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పదియెను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు.రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్టిసి ని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్, మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, గజ్జి రవి, బివి చారి, మామిడోజు వెంకటేశ్వర్లు, అంబటి నర్సయ్య, బీరెడ్డి సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిలువేరు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

సినిమా రంగంలో కోదాడ వాసులు రాణించడం అభినందనీయం

సందేశాత్మక చిత్రాలు నిర్మిస్తున్న అజగవా ఆర్ట్స్
నేనెక్కడున్న మంచి సందేశాత్మక చిత్రం
సినిమా డైరెక్టర్ మాధవ్ కోదాడ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):
సందేశాత్మక చిత్రాలతో కోదాడ వాసులు సీని రంగంలో రాణించడం అభినందనీయమని అజగవా ఆర్ట్స్ బ్యానర్ పై నిర్మించిన "నేనెక్కడున్న" సినిమా డైరెక్టర్ కోదాడ పట్టణానికి చెందిన మాధవ్ ను కోదాడను పట్టణ ప్రముఖులు అభినందించారు.గురువారం పట్టణంలోని రాయల్ బేకరీ లో సినిమా యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నేనెక్కడున్న సినిమా డైరెక్టర్ మాధవ్ కోదాడ మాట్లాడుతూ... ప్రస్తుతం జర్నలిజం, సామాజిక కోణంలో నేనెక్కడున్న అనే చిత్రాన్ని హిందీ, తెలుగులో నిర్మించినట్లుగా తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాత మారుతి శాంప్రసాద్ రెడ్డి వ్యవహరిస్తున్నారని , హీరో మిమో చక్రవర్తి, హీరోయిన్ శశాచత్రి, ప్రముఖనటులు బ్రహ్మానందం, పోసాని కృష్ణమురళి, తనికెళ్ల భరణి, షియాజ్ సిండే, మహేష్ ముంజేకర్, ల తో పాటు చాలామంది సినీ పరిశ్రమ నటులు ఉన్నట్లుగా తెలిపారు. మంచి సందేశాత్మక చిత్రంతో ప్రజల ముందుకు వస్తున్నామని ప్రజలు ఆదరించాలని కోరారు. కోదాడ పట్టణ వాసిగా అందరికీ సుపరిచితమైన వ్యక్తిని, పట్టణ ప్రజలు ప్రతిభ ఉన్న వ్యక్తులను ప్రోత్సహిస్తుంటారని అన్నారు. రాబోవు చిత్రాలు కోదాడ పట్టణంతో పాటు వివిధ మండలాలలో ప్రతిభ ఉన్న కళాకారులను ప్రోత్సహిస్తానని వారికి తప్పనిసరిగా సినిమాలో అవకాశాలు ఇస్తానని తెలిపారు. ఈనెల 28న ప్రేక్షకులకు ముందు రాబోతున్న చిత్రాన్ని

ఆదరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో..... ఓ పిట్ట కథ డైరెక్టర్ చందు ముందేటి తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

గరిడేపల్లి,ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):
గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని

ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది,ఓపి విభాగం పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి రిజిస్టర్ లో సంతకం చేసిన ప్రకారం వైద్యులు,సిబ్బంది ఉన్నారా,లేదా అని చూశారు. ఆస్పత్రిలో వైద్యసేవల కోసం వచ్చిన గర్భిణీలతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు.అనంతరం గారకుంటతండా గ్రామంలో నిర్వహించిన నిక్షయ శివర్ క్యాంప్ ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలు నుండి దగ్గు,జ్వరం, మరియు బరువు తగ్గిపోవడం, రాత్రిపూట జ్వరంతో కూడిన చెమట పట్టడం,దగ్గినప్పుడు రక్తం పడటం,ఆయాసం ఉన్న ప్రతి ఒక్కరు ఈ వంద రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలన్నారు.టీ.బీ రహిత సమాజం నిర్మించడంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలన్నారు.టి.బి అనుమానిత లక్షణాలు ఉన్న వారందరికీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ రోజు 51 మందికి తెమడ పరీక్ష,13 మందికి ఎక్స్ రే కొరకు ఏరియా హాస్పిటల్ హుజూర్ నగర్ కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. హెచ్.ఐ.వి, బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.రేపు ఈ కార్యక్రమం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున చుట్టుపక్కల గ్రామాల వారు ఈ క్యాంపును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.నరేష్, %ూ.ూ% వీరయ్య,టీ.బీ నోడల్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్,%ఎశ్రీష్టజూ ం% అశోక్,సాయి ఎంపీహెచ్ఏ శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ ఉపేందర్,గ్రామ కార్యదర్శి రమ్య,ఎస్ టిఎస్ మమత %ూఅఎం% విజయ, కవిత,ఐసిటిసి కౌన్సిలర్ విజయ్ కుమార్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

ఆలేరు, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):
ఈనెల 22న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆలేరు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్

గెలిచినట్లు అని, ఇంకెవరు గెలిచినవారు వెంటనే అధికార పార్టీలోకి చేరిపోయే అవకాశవాదులు అని అన్నారు. గత రెండుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా నర్సిరెడ్డి వ్యవహరిస్తున్నారని, నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. నర్సిరెడ్డి చర్వతేనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100% పాఠశాలలు, కళాశాల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్నారు ప్రభుత్వ హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీ లలో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్లుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రియంబర్స్మెంట్, జిపిఎఫ్, జి యల్ ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందిన ఐ కుబేర్లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైర్ అయిన ఉద్యోగుల గ్రాడ్యుటి, కమ్యూటేసన్, ఇతరత్రా రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాకపోవడంతో తీరు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీస్ నిబంధనలు రూపొందించి డిఇఓ, డిప్యూటీఈవో, ఎంఈఓ, డైట్, బీడీ కళాశాల అధ్యాపకుల ప్రధాన నిధులు చేపట్టాలని, గురుకులల పని వేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కేజీబీవీ ఉద్యోగులకు పే స్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, ట ప్ర రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లింగ అరుణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, సీనియర్ నాయకులు పెండెం నాగార్జున, కృష్ణారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై వెంకటేష్ యాదవ్, ఎండి సయ్యద్, జిల్లా కమిటీ సభ్యులు బి నర్సిరెడ్డి, కార్యకర్తలు వి సిద్దేశ్వర, కే సత్యనారాయణ, ఏ నరేష్, పి భాస్కరాచారి,, సుధాకర్ రెడ్డి తదితరున్నారు.

ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు...

నడిగూడెం, ఫిబ్రవరి 20 ,ప్రజా జ్యోతి:
2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 23న స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ చింతలపాటి వాణి తెలిపారు. 520 మంది విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. గంట ముందుగా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. బాల్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్ , పరీక్ష , ప్యా డు, తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. ఓఎం ఆర్ పద్ధతిలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు డెస్క్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

స్వయంభు భక్తాంజనేయ స్వామి ఆలయంలో జలాదివాసం...

హాలియా,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి)
స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు గురువారం స్వామివారి జలాదివాస కార్యక్రమం నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్,త్రిశతాధిక ప్రతిష్టాచార్యుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ద్వితీయ కాలయాగ శాలార్చన, నిత్య హెూమములు, ప్రతిష్టామూర్తులకు లక్షోద్ధారణ, అష్టమూర్తిగా

స్వప్నం,108 కళాశాలచే స్వామివారికి కళశాభికంశోభాయమానంగా నిర్వహించారు.అనంతరం సాయంత్రం వేద పారాయణం బింబశుద్ధి పురస్కృత జలాధివాసం, పుణ్య వాహచనము, నిత్య విధులు,సోమనాధ పూజ, యాగి యోగేశ్వర పూజ, ఆదివాసాంగ హెూమములు, నీరాజనం మంత్ర పుష్పములు, నిర్వహించారు.కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్,పారిశ్రామికవేత్త చిట్టిప్రోలు యాదగిరి,పేలపూడి బాలకృష్ణ,కార్యదర్శి వర్కాల సుధాకర్ రెడ్డి,కోశాధికారి రేపాల వెంకన్న,గౌని రాజా రమేష్ యాదవ్, కాకునూరి చిరనారాయణ, రామాంజి రెడ్డి,చెన్ను వెంకట్ నారాయణ రెడ్డి,కొమ్మనబోయిన శేఖర్ గౌడ్,వడ్డే సతీష్ రెడ్డి,నెర్మటి వెంకట్ రెడ్డి,వీరమల్ల శ్రీనివాస్ కృష్ణయ్య,సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ,మిట్టపల్లి శ్రీనివాస్,బందిలి పెద్ద సైదులు, మంచుకొండ శ్రీనివాస్,మధు భాస్కర్ రెడ్డి,పూజారులు రమణ శర్మ,వెంకటాచార్యులు, గోవర్ధన రాఘవాచార్యులు,భీష్మాచారి, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

ఆలేరు ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):
ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆర్యవైశ్య వర్గానికి చెందిన రేఖాగుప్తను ముఖ్యమంత్రిగా మోడీ నియమించినందుకు వర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ 27 సంవత్సరాలు అనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించిందని, ముఖ్యమంత్రిగా రేఖాగుప్తను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నియమించడం పై ఆర్యవైశ్య సంఘం ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారికి బిజెపి ఒక్కటే సరైన ప్రాతినిధ్యం కనిపిస్తున్నది ఒక్క భారతీయ జనతా పార్టీ అని, రాబోయే రోజుల్లో ప్రజలు బిజెపిని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపు నూరి వీరేశం, సముద్రాల(ఐడియా) శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు సిహెచ్ ప్రకాష్, సముద్రాల సత్యం, తాటికొండ ఉపేందర్, గందె అంజయ్య, పట్టణ సంఘం సభ్యులు ఎం అశోక్, పొద్దుటూరి మల్లికార్జున్, నాగ బండి జగదీష్, తోట ప్రశాంత్, పొద్దుటూరు ఉపేందర్, పొద్దుటూరి కుమార్ తదితరులు ఉన్నారు.

ఐఏఎస్ అధికారిని అంటే ఇలా ఉండాలి!

బాన్సువాడలో వినబడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మై పేరు!

(ప్రజా జ్యోతి) బాన్సువాడ. ఫిబ్రవరి 20. కామారెడ్డి జిల్లా, బాన్సువాడ పరిదిలో గల బొర్లం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో తరచూ ఏదో ఒక సంఘటన జరుగుతున్న క్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి , అక్కడ స్టే చేసి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఇకపై బాలికల విషయంలో ఉపాధ్యాయులు గాని ఇంకెవరైనా గాని ఎలాంటి ఇబ్బందులకు గురి చేసిన, సంరక్షణ విషయంలో కానీ, మెనూ విషయంలో కాని, ఎలాంటి నిర్లక్షం వహించిన ఊరుకునేది లేదన్నారు.వారికి కన్నబిడ్డల్లగా చూసుకోవాలని అన్నారు. ఇకపై పాఠశాలలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేస్తానని , ఎవరికైనా ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదు బాక్స్‌లో లిఖిత పూర్వకంగా కంప్లైంట్ చేయొచ్చు అన్నారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి.. ఎప్పుడూ, ఎక్కడ ,ఏ డిపార్ట్మెంట్, ఎ శాఖలను ,తనిఖి చేస్తుందోనని, అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.ఒకవేళ విజిట్ సమయములో, పొరపాట్లు జరిగినట్లు మేడం దృష్టికి వస్తే , సస్పెండ్ చేస్తానన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వేసవిలో తాగునీటికి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో గురువారం తాగునీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి డబ్ల్యూ, మిషన్ భగీరథ, పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్యంపై, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి మరమ్మతులు వేసవి కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో వార్డులలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలన్నారు. వారి స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు నిర్వహించాలని స్వీకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ లో సిగ్రిగ్రేషన్ షెడ్ లో సెగ్రిగేట్ చేయాలని తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి విత్తనాలు సక్రమంగా ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలన్నారు. మిషన్ భగీరథ అమృత్ పథకం కింద చేపడుతున్న పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ఆర్డీఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహసీల్దార్ మహేందర్, ఇన్చార్జి ఎంపీడీవో ప్రకాష్, పలు శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఒకరికి ఒకరు సహకరించుకొని ముందుకు సాగినప్పుడే అందరికీ సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సేవా తాత్పర్యాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కుల మత లింగ దివ్యాంగ తారతమ్యాలు లేకుండా అందరికీ సమన్యాయం జరగడమే సామాజిక న్యాయమని వారు తెలియజేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవ అధికారుల సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్, స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం, బివి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం డెన్మార్క్ లో 1995లో చర్చించడం జరిగిందన్నారు. అలాగే 2005 నవంబర్ 26న మరల చర్చించడం జరగగా 2009 ఫిబ్రవరి 20వ తేదీ సామాజిక న్యాయం అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. సామాజిక న్యాయం అనేది ఒకరితో సాధ్యమయ్యేది కాదని ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఎదుటి వారికి సహాయం చేయాలనే ఆలోచనతోనే సామాజిక న్యాయం అనేది జరుగుతుందని తెలిపారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగ విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు అనేది చేయించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుత తరుణంలో ఆసుపత్రికి హెల్త్ ఆర్థిక ఇబ్బందులు తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ గొప్ప ఆలోచన చేసి నీరామయ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేయడం సంతోషకరమన్నారు. దీనివల్ల ఎంతో పిల్లలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. దివ్యాంగ పిల్లలుగా జన్మించడానికి చాలా రకాల కారణాలు మన చేతులారా మనమే చేసుకోవడం జరుగుతుందన్నారు. అనవసర మత్తు పదార్థాలు ఇలాంటి తీసుకోవడం, అలాగే ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ఉచితంగా అందించే పౌష్టికాహారం తీసుకోవడం పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల బుద్ధిమాంద్యం మరియు మానసిక ఇతరత్రా వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యాయమూర్తి పద్మావతి, డాక్టర్ ఆకుల విశాల్, నారాయణరెడ్డి రమణారెడ్డి,తాటి వీరేశం, జీవన్ రావు, బాబా గౌడ్, విగ్నేష్ తదితరులను స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బంది ఉపాధ్యాయ బృందం పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి

– పీడీఎస్‌యు డిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: పేద విద్యార్థులు చదువుకోవడానికి కారణమవుతున్న పెండింగ్ రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేయాలని గిరిరాజ్ కళాశాల కమిటీ కార్యదర్శి నసీర్ డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక చట్టాల పైన,నిర్ణయాల పైన గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం గిరిరాజ్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ దేశం బాగుపడాలన్న విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం,కేంద్ర బడ్జెట్లో 10 శాతం,నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో ఉంటే పాఠశాల విద్యలో 5,8తరగతులకు డిటెన్షన్ విధానం వలన చాలామంది పేద విద్యార్థులు దూరమయ్యే అవకాశం ఉంది. వెంటనే డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగవలసిన విశ్వవిద్యాలయాలు కుళ్ళిన కుల,మత రాజకీయాలలో విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కోల్పోతుందన్నారు. వెంటనే విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తిని ఇవ్వాలని,బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల వేతనాలకే కాకుండా, విద్యాలయాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పి.డి.ఎస్.యు. నాయకులు వినయ, శ్రావణి, అర్చన, తనుజి, నవీన్ ,రమ్య తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా

ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 20. గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీరు, పారిశుధ్యం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతీరోజూ నిరంతర నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన పక్షంలో బోర్ వెల్స్ మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతీ రోజూ నిర్వహించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ లో సిగ్రిగేషన్ షేడ్ లో విడివిడిగా సెగ్రిగేట్ చేయాలని తెలిపారు. 12 వార్డ్ లలోని చెత్తను 7 వాహనాల ద్వారా చెత్త సేకరణ చేపడుతున్నామని మున్సిపల్ సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. పారిశుధ్య సిబ్బంది వేతనాలు సక్రమంగా చెల్లించాలని, ఈ.పి.ఎఫ్., ఈఎస్ఐ చెల్లించాలని తెలిపారు.అనంతరం మిషన్ భగీరథ, అమృత్ పథకం క్రింద చేపడుతున్న పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. లీకేజీలను సత్వరమే మూసివేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించి సంరక్షించాలని తెలిపారు. అనంతరం డి.ఆర్.సి.సి. కేంద్రం, సెగ్రిగేశన్ షేడ్‌లను కలెక్టర్ పరిశీలించారు. కంపోస్టు ఎరువును వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ను కలెక్టర్ సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల చదువు, వార్షిక పరీక్షల సన్నద్ధత, భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఉత్తర్ణత శాతం వివరాలు అడిగారు. ఈ సంవత్సరం కూడా వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలని తెలిపారు. వచ్చే సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించాలని సూచించారు. విద్యార్థులతో శానిటేషన్ పోస్టర్ ను , మాథ్స్ , ఫిజికల్ సైన్స్ కు సంబంధించిన వాటిపై విద్యార్థులను అడిగి బోర్డుపై జవాబు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ రమేష్, తహసీల్దార్ మహేందర్, ఇన్చార్జి ఎంపీడీఓ ప్రకాష్, పలు శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు కలిసి కలెక్టర్ భోజనం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. డైనింగ్ హాల్ కు వెళ్లి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం పై ఆరా తీశారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై ప్రిన్సిపాల్ కు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు కలెక్టర్కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ముచ్చటించారు. కలెక్టర్ విద్యార్థులతో శనిటేషన్ పోస్టర్ ను గణితం, ఫిజిక్స్, సైన్స్ కు సంబంధించిన వాటిపై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చక చక సమాధానాలు చెప్పారు. దీంతో విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని తెలిపారు. పరీక్షలో విద్యార్థులు ఒత్తిడికి లోని కాకుండా చూడాలని, వచ్చే సంవత్సరం ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహసీల్దార్ మహేందర్, ఎంఈఓ వెంకటేశం, ప్రిన్సిపాల్ సావిత్రి, ఇన్చార్జి ఎంపిడిఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సోయా కోనుగోలు పున:ప్రారంభం

– ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 20 గత కొన్ని రోజుల క్రితం మద్నూర్ వ్యవసాయ మార్కెట్ లో కొనుగోలు కేంద్రం మూత పడటంతో సోయా బీన్ ధాన్యం కొనుగోళ్లు నిలిచి పోయాయి. దాదాపుగా ఎనిమిది వేల క్వింటాళ్ల ధాన్యం మిగిలిపోవడంతో సోయా రైతులు ఆందోళన చెందడం జరిగింది. ఆరుగాలం శ్రమించి పంట వండించి,ధాన్యాన్ని అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకెళ్తే..ఆ పంటను కొనుగోలు చేయకపోతే రైతులు పడే బాధ ఎలా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు.ఎద్దు ఏడ్చిన ఎవుసం – రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది.అందుకే ఈ విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దగ్గరకు రైతులను తీసుకెళ్లి పరిస్థితి వివరించి,మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగింది.అయినా అక్కడితో ఆగకుండా.. దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి అక్కడ వ్యవసాయ శాఖ సహాయ మంత్రిని,కార్యదర్శిని సంబంధిత అధికారులను కలిసి సోయా కొనుగోలు చేపట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.వారు కూడా సానుకూలంగా స్పందించినప్పటికీ.. ఎటువంటి ఫలితం రాలేదు. ఎలాగైనా సోయా ధాన్యాన్ని కొనుగోలు చేయించి రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలని దృఢ నిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పరిస్థితి వివరించి అన్నదాతలను ఆదుకోవాలని కోరడం జరిగింది. .రైతు బిడ్డ, రైతు బాంధవుడు అయిన ముఖ్యమంత్రి వెంటనే మిగిలిన సోయా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దాని ఫలితంగా ఇప్పుడు సోయా కొనుగోళ్లు పునః ప్రారంభం కాబోతున్నాయి.. మిగిలిన సోయా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది.చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేయించే బాధ్యత నాది మీరు నిశ్చింతగా ఉండండి అన్నారు.రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని తెలిసిన వెంటనే వారికి అండగా నిలబడాలని, అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకోవాలనే గొప్ప మనసు కలిగిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు జుక్కల్ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన వెల్నెస్ హాస్పిటల్స్ బృందం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: గురువారం పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నిజామాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ మరియు జనరల్ మేనేజర్ ఎం.రాజేష్ .వెల్నెస్ హాస్పిటల్స్ హైదరాబాద్ లో 6 బ్రాంచులు ఉండగా కొత్తగా నిజామాబాద్ లో బ్రాంచ్ ఏర్పాటు చేయబోతున్న సందర్భంగా వారిని మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాగే ప్రజలకు ముందు ముందు తక్కువ ఖర్చుతో మంచి సేవలు అందించాలని కోరారు .మేనేజింగ్ డైరెక్టర్స్ తాళ్ల సుమన్ గౌడ్ ,అసద్ ఖాన్ మరియు వివేకనంద రెడ్డి లను మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

మార్కెట్ యార్డును సందర్శించిన పసుపు బోర్డు చైర్మన్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డును జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి సందర్శించారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమితులైన తర్వాత తొలిసారి మార్కెట్ యార్డుకు వచ్చిన పల్లె గంగారెడ్డికి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పాలకవర్గ సభ్యులు జె.మల్లేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో పసుపు క్రయవిక్రయాలను పరిశీలించారు. పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ రైతులు ఎండబెట్టిన తేమ శాతం లేకుండా తీసుకువచ్చిన పసుపునకు మంచి ధర లభిస్తుందన్నారు. కమిషన్ ఏజంట్లు కూడా రైతుల నుంచి ఎండిన పసుపును మాత్రమే యార్డుకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరి అపర్ణ, గ్రేడ్ సెక్రటరి శ్రీధర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై అశోక్ కుమార్‌కి సీపీఎం మద్దతు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 20. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ..ఉపాధ్యాయ ఎన్నికల్లో టీచర్ గా పనిచేసి రిటైర్మెంట్ అయిన నిరాడంబరంగా జీవిస్తున్న వై అశోక్ కుమార్ కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం మిగతా ఇద్దరు అభ్యర్థులు కూడా ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి మరొకరు ప్రవేట్ విద్యాసంస్థల అధిపతి వీరు వీరి ప్రయోజనాల కోసం వ్యాపారాల కోసం వస్తున్నారు. తప్ప ప్రభుత్వ విద్యా విధానం పకడ్బందీగా అమలు కోసం ఉద్యమించేందుకు కాదన్నారు కాబట్టి నిజాయితీగా ఉండే అశోక్ కుమార్ గారిని గెలిపిస్తే ఓటు వేసిన మనకు విలువ ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మూతి రామ్ నాయక్ కొత్త నరసింహులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 20. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఆయన ప్రారంభించారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాలను తెలుసుకున్నారు. పట్టణంలో పలువురు దాతలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సీసీ కెమెరాలు ఎంత ఎక్కువగా ఉంటే పట్టణం అంత ప్రశాంతంగా ఉంటుందన్నారు. అనంతరం పలువురు దాతలను ఐజీ సన్మానించారు. ఎస్పీ సింధుశర్మ, ఏఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

తిగుల్‌లో సమస్యల తిష్ట

* పట్టించుకోని ప్రత్యేక అధికారులు
* ఇబ్బందులు పడుతున్న ప్రజలు
* ఇళ్ల మధ్య మురుగు కుంట
* ప్రజలకు తప్పని తంటాలు

జగదేవపూర్: ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి) ప్రత్యేక పాలనలో పల్లెలు సమస్యలతో సతమతమవుతున్నాయి. పారిశుధ్య లోపం, తాగునీటి సమస్యలు.. విద్యుత్ దీపాలు సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్యదర్శిలు పనిభారంతో తమకేమి తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో సుమారు ఐదు వేలకు పైగా జనాభా ఉంది. గ్రామంలో తాగునీటి అవసరం నిమిత్తం ఐదు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. మిషన్ భగీరథ పథకం ప్రారంభం నుండి గ్రామంలో పంచాయతీ బోరుబావులు లేకుండా పోయాయి. మిషన్ భగీరథ నీరే దిక్కు. కాగా ఇటివల మిషన్ భగీరథ పైపులైన్లు తరచూ మరమ్మత్తులకు గురికావడం వల్ల గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమవుతుంది. సరి పడే తాగునీరు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండకాలం దృష్ట్యా ముందుగానే నీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామంలో విద్యుత్ దీపాలు లేక అంధకారంలో పడి ఉన్నాయి. గ్రామంలో నెల రోజులకు పైగా ఎస్సీ, బిసి కాలనీ స్తంభాల విద్యుత్ లైట్లు రాక బజార్లు అన్నీ చీమ్మ చీకటితో దర్శనమిస్తున్నాయి. రాత్రి పూట బజారు వెంట నడవాలంటే జనం జంకుతున్నారు. అసలే ఎండ కాలం ఆపై దొంగల భయం బజారు విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఎస్సీ కాలనీ పూర్తిస్థాయిలో స్తంభాలకు విద్యుత్ దీపాలు లేక కాలనీ మొత్తం అంధకారంగా మారింది. గ్రామ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడం లేదని, నిధుల కొరత కారణంగా వేయడం లేదని చెబుతున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు వేయాలని కోరుతున్నారు.

ఇళ్ల మధ్య మురుగు కుంట

గ్రామంలో ఎస్సీ కాలనీ మురికి కాల్వల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. గత కొన్నేళ్ల క్రితం మురికి కాల్వలు నిర్మాణం చేపట్టడంతో ప్రస్తుతం మురికి కాల్వలు ధ్వంసమై పారిశుధ్య సమస్యలు దర్శనమిస్తున్నాయి. ఎస్సీ, బిసి ఇళ్ల పక్కన గుడికుంట ఉంది. కాగా కొన్ని కాలనీల నుండి మురికి నీరు రావడం వల్ల కుంట మొత్తం మురుగునీటి కుంటగా మారింది. గతంలో వర్షం నీరు మాత్రమే కుంటలో నిల్వ ఉండేది. దీంతో ఆ నీరు మూగ జీవులకు దూప తీరేది. ప్రస్తుతం మురుగునీరు వచ్చి చేరడంతో పశువులు కూడా తాగడం లేదు. అలాగే ఇళ్లలోని చెత్త చెదారం కుంటలో వేయడం వల్ల కుంట అధ్వాన్నంగా తయారు అయింది. కుంటలో పందులు సైతం స్వైర విహారం చేస్తున్నాయి. కుంట పక్కన నుండి నిత్యం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వెళ్లుతుంటారు. విద్యార్థులు, ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సి దుస్థితి ఏర్పడింది. చుట్టుముట్టూ ఇళ్ల వారు దుర్వాసనకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి ఈగలు దోమలు రావడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జి ల్లాస్థాయి అధికారులు స్పందించి మురుగుకుంటను పూడ్చివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్ డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు .రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు కొనసాగిస్తామన్నారు.అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు ముత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంప్రారంభించిన .అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

కష్టపడ్డ కార్యకర్తలకు బిజెపిలోనే సముచితస్థానం

జగదేవపూర్: ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి) ఢిల్లీ రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మహిళ రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టడం అభినం దనీయమని బిజెపి సీనియర్ నాయకుడు బుద్ధ మహేందర్ గుప్త అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ మండల కేంద్రం లో బిజెపి సీనియర్ నాయకులు బుద్ధ మహేందర్ గుప్త మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలోనే అందరికి న్యాయం జరుగుతుందని, భార త ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం శరవేగంగా అభివృ ద్ధి చెందుతుందని, ఆర్యవైశ్యులకు బిజెపి లో మంచి గుర్తింపు ఉంటుం దని, కష్టపడ్డ కార్యకర్తలకు బిజెపి పార్టీ లోనే గుర్తింపు ఉంటుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జయకేతనం ఎగుర వేస్తుందని, బి ఆర్ ఎస్, పార్టీ , కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితమ య్యాయని, ప్రజా సంక్షేమ పాలన బిజెపికే సాధ్యమని, ప్రజలు వైపు ఉన్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే కాలంలోఅధికారం చేపట్టడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.

గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కొయ్యడ బాలమణి

చేర్యాల,ప్రజాజ్యోతి: మండలంలోని పెద్దరాజుపేట గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా కొయ్యడ బాలమణి నియ

మితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షురాలిగా బోజ్జ మంజుల, కార్యదర్శిగా అంకని లత తో పాటుగా 12 మంది కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం చేర్యాల మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి వారికి నియమాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తి చూపుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని కాంగ్రెస్ పటిష్టతకు పని చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడాని శక్తి వంచనగా కృషి చేయాలనీ తెలిపారు. గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా, కార్యవర్గ సభ్యులుగా తమను నియమించినందుకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావుకు, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు ముద్దాం లక్ష్మి, మండల అధ్యక్షురాలు రేకుల పల్లి విజయలక్ష్మికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

లేబర్ బోర్డు కమిషనర్‌ను వెంటనే నియమించాలి

* భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం

సిద్ధిపేట,ప్రజాజ్యోతి: రాష్ట్రంలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కా రం కోసం లేబర్ బోర్డు కమిషనర్ ను నియమించకపోవడం శోచనీయ కమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చైర్మన్ నియమించాలని భవన నిర్మా ణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ప్రశ్నించా రు..సిద్దిపేట పట్టణం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మా ణ రంగాల కార్మిక సమస్యలను చెప్పుకోవడానికి సరియైన అధికారిని ఇప్పటి వరకు నియమించకపోవడం ఏంటని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు లేబర్ బోర్డు కమిషనర్ ను నియమించకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు 2వే ల కోట్ల రూపాయలు లేబర్ బోర్డు వద్ద ఉన్న భవన కార్మికులకు ఏదై నా ప్రమాదం జరిగితే నిధులు కేటాయించుకునే పరిస్థితి లేకుండా పో తుందన్నారు..కార్మికులు పడే కష్టాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రమాదాలు జరిగితే తక్షణమే భీమ వర్తిం ప చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణా రావు కార్మికుల పక్షాన మాట్లాడడం శుభ సూచకమని మంత్రి జూపల్లి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చూడాలని దరి పల్లి చంద్రం కోరారు.

అంధకారంలో కాలనీలు

గోవులను దొంగలించి అమ్ముతున్న ముఠా అరెస్ట్

* కోహిర్ ఎస్ఐ గోపతి సతీష్

జహీరాబాద్, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్ర పరిధిలో గల గురువారం ఉదయం 5 గంటలకు కవేలి గ్రామ చౌరస్తాలో కూడలి వద్ద ఎస్ఐ గోపతి సతీష్ వారి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా TS 13యూబి 6281 నంబర్ గల ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంతో కనబడడంతో వారిని విచారించగా... వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో అను మానం వచ్చి ఆటో తనిఖీ చేస్తే అందులో చాకు ఐరన్ రాడ్ తో పాటు కట్టెలు ఉన్నట్లు గుర్తించారు. ఎస్సై గోపతి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం నలుగురు నిందితులు, జహీరాబాద్ పట్టణంలో కాకుండా చిరాగ్ పల్లి గురుజ్వాడ, మద్రి, రాజి నెల్లి వంటి ప్రాంతాలలో ఆవులు గేదెలను హైదరాబాద్ తరలించి అక్కడున్న కటిక వారికి అమ్ముతున్నట్లు తెలిపారని వీరి పై హైదరాబాద్ బోయిన్ పల్లి, తిరుమలగిరి వంటి ప్రాంతాల్లో కేసు నమోదు అయినట్లు తెలిపారు. మహమ్మద్ అయూబ్ A-1 గా మహమ్మద్ వృత్తి (డ్రైవర్) ఖురేషి A-2 వృత్తి (చికెన్ షాప్) గౌస్ ఖాన్ A-3, వృత్తి ఆటో డ్రైవర్ A-4 అమీర్ ఖాన్ వృత్తి ఆటో డ్రైవర్ గల నలుగురు నిందితులు హైదరాబాద్ చెందిన వారిగా వారిపై పాత కేసులు కూడా ఉన్నాయని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్సై సతీష్ వివరాలు వెల్లడించారు.

ప్రతి ఓటర్‌కు స్లిప్పులు అందజేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)20 ఫిబ్రవరి-25, ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోహవేలి ఘన్పూర్ తహసిల్దార్ సింధూ రేణుక కలెక్టర్ ను కలిశారు . హవేలీ ఘన్పూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ బొరంగాబాద్ లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428 లో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్ ను సంబంధిత తహసిల్దార్ ద్వారా తీసుకున్నారు .జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్‌లను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని , సూచించారు . ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు ఉపద్యాయులు, తమ ఓటు హక్కును ఈనెల 27 వ తారీఖున తమ తమ పోలింగ్ కేంద్రాలలో వినియోగించు కోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సమావేశంలో హవేలీ ఘన్పూర్ తహసి ల్దార్ సింధు రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామకోటి రామరాజుకు ఘన సన్మానం

* రామకోటి సేవలు అభినందనీయం
* వంగపల్లి అంజయ్య స్వామి

రాయపోల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి రామకోటి రామరాజు సేవలు అభినందనీయం అని వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో రామకోటి రామరాజు ఘన సన్మానం చేశారు. అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అనగా 23-02-2025 రోజున నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా రామకోటి రామరాజుకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే విధంగా కృషి చేస్తూ ప్రతి మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభిందనేయం అని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు.

ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

ప్రజా జ్యోతి సిద్ధిపేట, కొండపాక : కొండపాక మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మ్యారమైన రజిత మూడు నెలల నుండి అనారోగ్యంతో హైదరాబాదులో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలి ఆర్థిక పరిస్థితి గురించి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ దృషికి తెచ్చారు. ఆయన స్పందించి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి లకు విషయం తెలియజేశారు. బాధితురాలి వైద్య ఖర్చులకోసం రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. గతంలో కూడా 3 లక్షల ఎల్ఓసి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మ్యారమైన రజిత భర్త మల్లేశం మాట్లాడుతూ తన భార్య వైద్యం కోసం గత రెండు నెలల క్రితం మూడు లక్షల ఎల్ఓసి, గురువారం రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి వైద్య ఖర్చుల బారం నుండి కాపాడినందుకు మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ లకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు జిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువువదులను ఆశీర్వదించిన చెరుకు శ్రీని వాస్ రెడ్డి

తొగుట ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి): తుక్కాపూర్ గ్రామానికి చెందిన బర్రింకల రవి కూతురు మానస - కిరణ్ ల వివాహానికి సిద్ధిపేట లోని వయోల గార్డెన్ లో హాజరై నూతన వధూవరులను చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి. తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాలా సాయి. తుక్కాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బర్రెంకల స్వామి. కాంగ్రెస్ నాయకులు కాసర్ల యాదగిరి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

కంగ్టి, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి) భార్యను కిరాతకంగా గొడ్డలితో నరికి చంపిన సంఘటన కంగ్టి మండలంలోని తుర్కవడగామాలో గురువారం చోటు చేసుకుంది స్థానిక ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తుర్కవడగామ గ్రామానికి చెందిన చంద్రమ్మ (45)కూలిపనిచేస్తూ బ్రతికేది తరుచుగా భర్త గుండప్ప (50)మద్యం తాగి గొడవ చేసేవాడు యధా విధిగా బుధవావారం రాత్రి సైతం మద్యం తాగి వచ్చి గొడవ పడ్డాడు ఇద్దరిమధ్య మాట మాట పెరిగి గొడవకు దారి తీయడంతో ఇంట్లో ఉన్న గొడ్డలితో అతి కిరతకంగా నరికి చంపాడు. ఈ విషయం గురువారం ఉదయం ఇరుగుపొరుగు వారికీ తెలియడంతో పోలీసులకు సంప్రదించారు.ఎస్ఐ నిందితుణ్ణి అదుపులోకి తీసుకుని, శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ సుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నూతన కమిటీ ఎన్నిక

చేర్యాల,ప్రజాజ్యోతి: కడవెరుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మహిళల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో పాటు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు కాంగ్రెస్తో మహిళలకు అండగా నిలుస్తూ రేపు రాబోతున్న రోజుల్లో ఎలక్షన్లలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి మహిళలతో కమిటీ ఏర్పాటు చేసుకొని సంక్షేమ పథకాలు మహిళల్లోకి వెళ్లేందుకు విస్తృతంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాసరి కళావతి మండల అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి ఉపాధ్యక్షురాలు శెట్టి పుష్ప వీరి ఆధ్వర్యంలో కడవెరుగు గ్రామంలో మహిళలతో కలిసి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిన ఇప్పల రజిత అధ్యక్షురాలు పిట్టల కనకవ్వ ఉపాధ్యక్షురాలు కార్యదర్శి కొమ్ముల బాలమని గ్రామ బూత్ అధ్యక్షురాలు పాముకుంట వసంత కార్యవర్గ సభ్యులు పిల్లి ఉపేంద్ర దొడ్డి మంజుల పిట్టల కనుకవ్వ కొమ్ముల లలిత గుజ్జు బుధమ్మ తదితరులు మహిళలు పాల్గొనడం జరిగింది.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)20 ఫిబ్రవరి-25, వైద్యులు అందుబాటులో ఉండాలి. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా పరిధిలోని చేగుంట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ ల తోను, రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.డాక్టర్ తో వివిధ రకాల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, , అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది, తదితరులున్నారు.

ఘనంగా మిద్దెల జితేందర్ పుట్టినరోజు వేడుకలు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : ఘనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ పుట్టినరోజు వేడుకలు చంపాపేట్ డివిజన్ లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరాజ్ గోపాల్ మరియు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు వెంకటరెడ్డి. పుష్పం ఇచ్చి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో ఆనందమైన జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా అన్నారు.

ప్రీ ఫైనల్ పరీక్షలను పర్యవేక్షించిన జిల్లా విద్యాధికారి రేణుకా దేవి

పరిగి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకా దేవి గురువారం జిల్లా పరిషత్ నం.1 పాఠశాల ను సందర్శించి ప్రీ ఫైనల్ పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులను పర్యవేక్షించారు. విద్యార్థులకు సూచనలు చేస్తూ ప్రతి ఒక్కరూ కూడా మంచి ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో చదువుకోవాలని మంచి ఫలితాలను తీసుకురావాలని ఎవరు కూడా పరీక్షలలో నిర్లక్ష్యం చేయకుండా అందరూ ఉత్తీర్ణులు అవ్వాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులకు చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గురించి వారు ఉత్తీర్ణులయ్యే విధంగా చూడాలని పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి కూడా ఉత్తీర్ణులయ్యేటట్లు చూడాలన్నారు. జిల్లా విద్యాధికారి తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి గోపాల్ పాల్గొన్నారు.

ఎల్.బి నగర్ - మన్సూరాబాద్ కామినేని చౌరస్తా జంక్షన్‌ను సుందరికరణ

జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : మన్సూరాబాద్ డివిజన్ కామినేని చౌరస్తా వద్ద ఉన్న వైఎస్ఆర్ జంక్షన్ రింగ్ సర్కిల్ పెద్దగా ఉండడంతో నాగోల్‌కు వెళ్లడానికి, డివిఎం కాలేజీ సబ్ రోడ్డుకు వెళ్లడానికి మరియు మన్సూరాబాద్ లోకి రావడానికి ప్రధానమైన జంక్షన్‌ను కొంచం తగ్గించే వ్యయంతో రూ :60లక్షలతో సుందరీకరణ చేస్తున్న పనులను సిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఉన్నట్లుగానే వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేసిన కామినేని చౌరస్తా సర్కిల్ ను అదే పేరుతో నామకరణం చేసుకుంటూ, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కూడా మాట్లాడి కొంచెం సర్కిల్ సైజులు తగ్గించి ఒక అద్భుతమైన ఫౌంటెన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నో నెలల క్రితం ఏర్పాటు చేసి నిర్మించుకున్న ఆక్సిజన్ పార్కును ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లేదని వెంటనే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి తొందరగా ఆక్సిజన్ పార్కును ప్రారంభించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంజల జగన్, పారంద సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నియమితులైన వారికీ శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు

– తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీపీసీసీ) అధ్యక్షులుగా కావాలి గోపాల్ ముదిరాజ్ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీపీసీసీ) జనరల్ సెక్రటరీ గా కర్ల ఉపేందర్ రెడ్డి నియమితులైన సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శిగా శివకుమార్

మొయినాబాద్: ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) : శాలివాహన(కుమ్మరి) సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కుమ్మరి శివకుమార్ నియమితులయ్యారు. మండలంలోని హిమాయత్ నగర్ గ్రామానికి శివకుమార్ తెలంగాణ శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరుకు ఆయనకు రాష్ట్ర సంఘం సభ్యులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని సంఘం సభ్యులను అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రభుత్వం ద్వారా వచ్చే ఫలాలు అందరికి చేకురే విధం గా కృషి చేస్తానని శివకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పజెప్పిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

అవార్డుల బహుకరణలు

- విశాల్‌గౌడ్ సమాజసేవకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డును దుబాయిలో బహుకరించిన భారత ప్రభుత్వ కేంద్రమంత్రి రామదాస్ అథవలె
- 40 దేశాల ప్రతినిధులతోపాటు అవార్డును అందుకున్న విశాల్‌గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి : హైదరాబాదులో చేసిన సామాజిక.. రాజకీయ సేవాకార్యక్రమాలకుగాను యువనాయకుడు, సేవాభావి కెపి విశాల్‌గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రభుత్వ కేంద్ర మంత్రి రామదాస్ అథవలే చేతుల మీదుగా గురువారం బహుకరించింది. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల్లో 2024వ సంవత్సరంలో అత్యుత్తమ సామాజిక సేవలను అందించిన వారిని దుబాయిలోని పామ్ జుమేరియా హొటెల్‌లో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఛాంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హమీద్ మొహమ్మద్ బిన్ సాలెం, దుబై వరల్డ్ ట్రేడ్ సెంటర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మాహిర్ అబ్దుల్‌కరీమ్ జుల్ఫర్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అడ్వోకేట్ సంతోష్ శుక్లా, మిడిల్ ఈస్ట్ అధ్యక్షుడు డా. జితేంద్ర మత్లాని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అల్ మఖ్తూమ్ ఫౌండేషన్ ట్రస్టీ మిర్జా అల్ సాహెగ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైమానిక దళం కార్యనిర్వాహక డైరెక్టర్ మొహమ్మద్ మాజ్మీ, డా. బహోర్ అల్ హూదీ, ఇబ్రహీం యాహూద్ మరియు ఇతరుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కెపి విశాల్‌గౌడ్ 2010 నుంచి సుమారు ఒకటిన్నర దశాబ్దంగా హైదరాబాదు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ వచ్చారు. అనేక సంఘటనల్లో ఎప్పుడూ బాధితుల పక్షాన అండగా నిలుస్తూ వచ్చారు. ముఖ్యంగా ఆయన ప్రతి ఏటా వరదలు వచ్చినపుడు, కరోనా సమయాల్లో రాత్రింబవళ్ళు తన వద్ద వున్న వందలాది వాలంటీర్లు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా సేవలందించారు. వరదల్లో ఇళ్ళతో సహా నీట మునిగినపుడు వేలాది మందికి రాత్రికి రాత్రే భోజనాలను సమకూర్చడం, తాగునీటిని అందించడం, వారికి తాత్కాలికంగా దుప్పట్లు పంపిణీ చెయ్యడం, తాత్కాలిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేశారు. అయితే వీటన్నింటిని ఆయన ప్రచారానికి దూరంగా బాధితులకు అండగా నిలిచి సమకూర్చడం జరిగింది. వీటికి సంబంధించిన వివరాలు సేకరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ పక్స్‌లెన్స్ అవార్డును బహుకరించింది.

మహిళా సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి

బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ఆడపిల్లల "బంగారు" భవిష్యత్తు, ఆర్థిక సాధికారతకై పనిచేస్తున్న "మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్" యాజమాన్యానికి నా అభినందనలు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి) : బహదూర్ పల్లిలోని కెఎం.పాండు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై 337 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26.72 లక్షల రూపాయల విలువగల స్కాలర్ షిప్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, ఆడపిల్ల విద్యాభివృద్ధితోనే కుటుంబం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందని నమ్మి ఆడపిల్లల విద్యకై జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కార్యక్రమాన్ని మహిళల సాధికారతకై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 95,000 మందికి స్కాలర్ షిప్పులను అందించడం, నేడు మరో మారు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలోని 337 మంది విద్యార్థినులకు 26.72 లక్షల రూపాయలను స్కాలర్ షిప్ రూపంలో అందించడం అత్యంత అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆడపిల్లల విద్యాభివృద్ధికై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపట్టే ప్రతి కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జోనల్ హెడ్ షణీబ్.కె, కూకట్ పల్లి స్టోర్ మేనేజర్ మహమ్మద్ ఇర్ఫాన్, కె.పి.హెచ్.బి స్టోర్ మేనేజర్ శ్రీనివాస్. కెఎన్, మార్కెటింగ్ హెడ్ రాకేష్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయిన్ సెక్రెటరీ డాక్టర్ ఆర్. జోత్స్న రాణి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్రరావు, కూకట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటయ్య, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,మైసిగారి శ్రావణ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్ జాతీయస్థాయి పరీక్షల్లో 34 మంది ఎంపిక

- శ్రీ చైతన్య పాఠశాల వేధికగా ఒలంపియాడ్ పరీక్షలలో సత్త చాటిన విద్యార్థులు
- ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ ఫిబ్రవరి 20ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో విజయ కేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తాండూరుపట్టణంలోని పాత కుంటలో కొనసాగు తున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన క్యాట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో 34 మంది విద్యార్థులు విజయం సాధించడం అభినందనీ యమని తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యాలతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతం నుండి 34 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన క్యాట్ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న పరిజ్ఞానాన్ని అట్టి పరిజ్ఞానాన్ని వెలికి తీయడంలో శ్రీ చైతన్య పాఠశాల ముందు వరుసలో ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. విద్యార్థులు మంచి ప్రయోజకులవ్వాలనే కళ నెరవేర్చాలనే ఉద్దేశంతోనే ఓ మంచి పాఠశాలను ఎంపిక చేసే పనిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారన్నారు.

ఇదే ఉత్సాహంతో మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం కోసం చదువుతోపాటు క్రీడలపై కూడ దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలోఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జి ఎం వెంకట్, స్టేట్ అకాడమిక్ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్లు వీరస్వామి, తులసి, ఆఫ్రిన్, భాగ్యశ్రీలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, పాఠశాల డీన్ విజయ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఇర్ఫాన, ప్రైమరీ ఇంచార్జ్ పూజ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అనిత, ఏవో మురళీ మనోహర్ రెడ్డి, రమేష్, సాయి ప్రసాద్ రెడ్డి, సంజీవ్, గోపాల్, షబ్బీర్, విజయ భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు పూలమాల ధరింపజేసిన సంత్ సేవాలాల్ సభ్యులు

కోడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ధరింపజేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఉత్సవా కమిటీ బంజారా నాయకులు ఈకార్యక్రమంలో ఉత్సవా కమిటీ అధ్యక్షుడు శివ చౌహాన్,ప్రధానకార్యదర్శి తాజా మాజీ కౌన్సిలర్ శంక ర్ నాయక్, చందర్ నాయక్,రాజు నాయక్ సామ్య నాయక్, రతన్ నాయక్, రమేష్ నాయక్, సర్పంచ్ రాజు నాయక్,చందర్ నాయక్,చందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) : పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామం గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయ14వ వార్షికోత్సవ వేడుకలుపెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ జెడ్పిటిసి కౌన్సిలర్లను పెద్దలను కొత్తపల్లి జైపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి. ఈ సందర్భంగా కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కరుణ కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బింగీ దేవదాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు పండుగల జయశ్రీ రాజు, విద్యా విజయేందర్,జక్కి యాదయ్య, గౌడ్ డైరెక్టర్లు పర్వత్ శ్రీనివాస్ రెడ్డి, బండ్ల గూడెం వెంకటేష్ గౌడ్, తులసి గారి బాలయ్య, సంఘీ బిక్షపతి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇటుకల వెంకట్ రెడ్డి, కేసీ నరేందర్, ఎరుకల రాజేశ్వర్గౌడ్, బత్తుల యాదయ్య గౌడ్, పాడే జంగయ్యతదితరులు పాల్గొన్నారు,భక్తులు పసుమాముల గ్రామం నుండి కాకుండా పరిసర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభినందనలు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఎన్.టి.ఆర్ నగర్ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషిచెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆమంచి శ్రీహర్ష, కాలనీ అధ్యక్షులు రెడ్డిపల్లి సుధాకర్,ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప,ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్,కోశాధికారి బైపునేని మోహన్, ,ప్రశాంత్ కుమార్,కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి పాటు తదితరులు పాల్గొన్నారు..

కుంట్లూరు రోడ్డులో ఘనంగా నివేదిత ఎంటర్ ప్రైజెస్, తాటి బెల్లం హోటల్ ప్రారంభోత్సవం

అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి20 (ప్రజా జ్యోతి) : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ఎదురుగా బుధవారం నివేదిత ఎంటర్ప్రైజెస్ తిరునల్ వెల్లి తాటి బెల్లంకాఫీ టీ హోటల్‌ను హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి,అమరాన్ బ్యాటరీస్ సంస్థ నిర్వాహకులు దీపక్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి నివేదిత ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు అరూరు వెంకటేష్, దొమ్మాటి అనిల్ కుమార్, పగిళ్ళ మహేష్ లతో కలసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంకటేష్ అనిల్ మహేష్‌లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని కల్పించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ వద్దఅన్ని వాహనాలకు నాణ్యతతో కూడిన అమరాన్ బ్యాటరీస్ఇన్వెర్టర్స్ తక్కువ ధరలు అందుబాటులో ఉంటాయని,తిరునెలవేలి ప్రత్యేకత అయిన తాటి బెల్లం టీ, కాఫీ లభిస్తుందని, ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. తాటి బెల్లంతో చేసిన టీ, కాఫీ ఆరోగ్యానికి చాలా మంచివిగాపేరు పొందాయని ఇవి సాధారణ చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగాఉపయోగపడతాయన్నారు. ఆరోగ్యకరమైన మిఠాస తాటి బెల్లం సహజమైన చక్కెరయిన సుక్రోస్, గ్లూకోజ్, ఫ్రుక్టోస్ ను కలిగి ఉంటుంది, ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. జీర్ణ వ్యవస్థకు మేలు తాటి బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంది. అజీర్ణ సమస్యలతో బాధపడే వారికి ఇది ఉపశమనం కలిగిస్తుందనిఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొమ్మాటి సునీత గోపాల్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, శుభోదయ కాలనీ అధ్యక్షుడు ఇట్టగోని నరసింహ,మాజీ అధ్యక్షుడు సారా.శ్రీనివాస్ గౌడ్,పుట్ట శ్రీరాములు,గడ్డం సత్యనారాయణ,ఈసం శంకర్,నరేష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్యం చేయటంలో కవుల పాత్ర కీలకం: వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) : చైతన్యానికి కవులు, కళాకారుల పాత్ర కీలకమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం,కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడానికి కవులు, కళాకారుల రచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు ,కళాకారుల పాత్ర గొప్పదని అన్నారు. ఒక అక్షరం లక్ష మెదళ్ల కదలికని ప్రజాకవి కాళోజీ మాటలు అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. కదిలేది, కదిలించేది కవిత్వమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న కవులు,కళాకారులకు తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల భాగంగా కవిశ్రీ సత్తిబాబు రచించిన ప్రయాణం బాల్యం నుంచి ..అనే కవితా సంపుటిని జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షుడు జేవీ కుమార్ చేపూరి తొలిపలుకులతో సభ ప్రారంభం కాగా ప్రముఖ కవి,రచయిత వసీరా కవితా సంపుటిని సమీక్షించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు సమన్వయంతో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా నిర్వాహణలో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో శేరిలింగంపల్లి కవులు పావనేశ్వరి నిమ్మగడ్డ సుమ చంద్ర,కొలచనవిజయభారతి, సిహెచ్ ఉషారాణి రావినూతల జగదీశ్వరి,డాక్టర్ రమ్య స్వరూప్,ముడుంబై మంజుల రాణి,మల్కని విజయలక్ష్మి, చంద్ర ప్రకాష్ గుప్తా, శ్రీ విశ్వనాథ రెడ్డి, గూండ్ల నారాయణ, మాచవోలు శ్రీధర్ రావు, భమిడిపాటి వెంకటేశ్వరరావు డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు, ఎం వి చంద్రశేఖర రావు, కవిశ్రీ సత్తిబాబులు హాజరయ్యారు.. శేరిలింగంపల్లి రచయితల సంఘం కోశాధికారి భీమా శ్రీనివాస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో. స్థానిక కాంగ్రెస్ నాయకులు యం.రఘునందన్ రెడ్డి, ఉరిటి వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సుల్తానాబాద్,ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) : విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం అవుతుందని కరీంనగర్ రీజినల్ నార్కోటిక్ కంట్రోల్ సబ్ ఇన్స్పెక్టర్ జి రమేష్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా

ఎస్సై రమేష్ మాట్లాడుతూ సినిమాలు, స్నేహితుల ప్రభావంతో విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నపుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. స్మార్ట్ఫోన్, సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తు విలువైన కాలాన్ని వృథా చేస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సరైన అవగాహన లేకపోవడంతో మోసపోతున్నట్లు తెలిపారు. మంచి పుస్తకాలను చదువుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలపై కలిగే దుష్పరిణామాలపై ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఆర్మ్డ్ రిజర్వు మొబిలైజేషన్

కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 20,ప్రజాజ్యోతి,

ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా ప్రతీ సంవత్సరం నిర్వహించే వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది.కరీంనగర్ పోలీసు

కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన డిమొబిలైసెషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ హాజరయ్యారు,ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేయుటకు ముఖ్యంగా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సేవలు వినియోగించుకుంటామన్నారు. ఈ మొబిలైసెషన్ లో భాగంగా సాయుధ బలగాల పోలీసులకు, విధులకు సంబందించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్ , మాబ్ ఆపరేషన్,వెపన్ ఫైరింగ్ మొదలగు అన్నీ అంశాల్లో 20 రోజుల పాటు శిక్షణ అందించామన్నారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధుల్లో కనబరుస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజనీకాంత్,జానీమియా,శ్రీధర్ రెడ్డి,సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్

కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 20,ప్రజాజ్యోతి:

యువత మత్తు పదార్థాలకు అల వాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ అన్నారు.గురువారం కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్,బావుపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యువతకు యాంటీ డ్రగ్పై అవగాహన సమావే శం నిర్వహించారు.గంజాయిని

విద్యార్థులకు అల వాటు చేసే తీరు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారినపడి మానసికంగా,శారీరకంగా,ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు,విద్యార్థులు వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిపిఓ పర్వీన్, ఐసిపిఎస్ కవిత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎక్సైజ్ సిబ్బంది స్వప్న,శ్రీలత,రమాదేవి పాల్గొన్నారు,

ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

కరీంనగర్ రూరల్,ఫిబ్రవరి 20,ప్రజాజ్యోతి:

దుర్నేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం రేపింది.గురువారం ఉదయం విద్యార్థులు పాఠశాలకు వచ్చే సరికి వాటిని చూసి భయభ్రాంతులకు గురయ్యారు. బుధవారం రాత్రి స్కూల్ ఆవరణలో ప్రధానోపాధ్యా యుడి గది ముందు పసుపు కుంకుమతో పాటు నిమ్మకాయలను పెట్టి క్షుద్ర పూజలు చేసినట్టు ఆనవాళ్లు ఉన్నాయి.ఎవరో గ్రామానికి చెందిన వారు ఈ ఘటనకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.పాఠశాలలో పూజలు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు ఇలాంటి వారిని కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

దేశ ఆర్థిక వ్యవస్థ వియోగాధరునిపై ఆధారపడి ఉంటుంది

శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. జాస్తీ రవి కుమార్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి)

అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఎ బి జి పి)స్వర్ణ(50 వసంతాలు)జయంతి ఉత్సవాల ముగింపు లో భాగంగా గురువారం రోజున

తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ లో వినియోగదారుల చట్టం పై అవగాహన సదస్సు ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. జాస్తీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని , వస్తువుల కొనుగోలు విషయంలో తగిన అవగాహన కలిగి ఉండాలని , మార్కెట్లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి కొనుగోలు సందర్భంగా క్యాష్ బిల్ తీసుకొని అవసరమైన టాక్స్ కట్టినట్లయితే మోసపోకుండా ఉండే అవకాశం తో పాటుగా మనం కట్టిన టాక్స్ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా , ప్రభుత్వం వెచ్చిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి లో ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశనుండి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని తోటి వారికి సహకారం అదించాలని సూచించారు.రోడ్డు ప్రమాధాలు జరుగకుండా ఉండటానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వస్తువులు కోనేముందు నాణ్యత, వారంటీ, గ్యారంటీ, అన్ని తెలుసుకొని సరైన రసీదు పొందాలని తెలిపారు..

కార్యక్రమ ముఖ్య వ్వక్త గా విచ్చేసిన ప్రజ్ఞాభారతి రాష్ట్ర సహాయ కార్యదర్శి డా. నిరంజనా చారీ మాట్లాడుతూ వినియోగదారులు తప్పుడు ప్రకటనలతో తప్పు దారి పడుతూ, నాణ్యత ప్రమాణాలు లేని వస్తువులు అధిక ధరలకు పొంది మోసపోవడం జరుగుతుందనీ, అందుకోసం వినియోగహరు రక్షణ చట్టం ప్రతి ఒక్కరు

తెలుసుకొని ఇతరులకు అవగాహనా కల్పించాలన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 లోని ఆరు (6) ప్రాథమిక హక్కులైన భద్రత హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంచుకునే హక్కు, వినబడే హక్కు, పరిష్కారాన్ని కోరే హక్కు, వినియోగదారుల విద్యా హక్కులపైన విశ్లేషణ చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ గురించి ఈ సందర్భంగాతెలియజేశారు..వినియోగదారుల అవగాహన హక్కు కాదు – ఒక విధి అని జాగో గ్రాహక్ జాగో అంటూ దేశ ప్రజలను చైతన్య పరచడంలో ఏ బి జి పి ఎంతో కృషి చేస్తుందన్నారు . ఆ దిశలో అనేక కార్యక్రమాలు ఏ బి జి పీ అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ ప్రకటించారు.అధ్యక్షులు గా నలువాలా రాజేందర్, ఉపాధ్యక్షులు హరి ప్రసాద్, భగవాన్ రెడ్డి, గంధ్ర సత్యనారాయణ రావు, కార్యదర్శి సురభి శ్రీధర్, సహాయ కార్యదర్శులు చిదురాల రామ్ మోహన్, రాపర్తి శ్రీనివాస్, కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శి కొత్తకొండ సాయికృష్ణ సభ్యులుగా దండే శ్రీనివాస్, అన్నాడి అశోక్ రెడ్డి, కంది శ్రీనివాస్, అంజిరెడ్డి, కుమారస్వామి లు ఎన్నికయ్యారు. ఈ కారిక్రమంలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ జాయింట్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి, అఖిల భారతీయ గ్రహాక్ పంచాయత్ బాద్యులు నాగమల్ల సురేష్, నలువాల రాజేందర్, గంధ్ర సత్యనారాయణ రావు, సురభి శ్రీధర్, హరి ప్రసాద్, కొత్తకొండ సాయికృష్ణ,చిదురాల రామ్ మోహన్,అంజిరెడ్డి,కుమారస్వామి, కట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనులలో వర్క్స్ మెన్ పాత్ర కీలకం

సౌత్ సెంట్రల్ జోన్ డియంయస్ సుధీర్

గోదావరిఖని , ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)

సింగరేణి బొగ్గు గనులలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు ఉత్పత్తి చేయడంలో వర్క్స్ మెన్ పాత్ర ఎంతో కీలక

మైందని సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్డి.యం.యస్ సుధీర్ జి.ఖైసారే ఆన్నారు.గురువారం గోదావరిఖని ఇల్లంద్ క్లబ్ లో వర్కమెన్ ఇన్స్పెక్టర్ల భద్రతా పై అవగాహన సదస్సు నిర్వహించారు.సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డి ఎం ఎస్ (మెకానికల్)సుధీర్ జి.ఖైసారే,డిడి ఎమ్మెస్ (మైనింగ్) బానోతు వెంకన్న,ఎస్ సి జెడ్ హైదరాబాద్ ఎల్.వి సూర్యనారాయణ,సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్)విశ్వనాద్ బిహేరా, డి ఎం ఎస్ (ఎలక్ట్రికల్), ఎస్ ఎస్ సి జెడ్ హైదరాబాద్, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్,అధికారుల సంఘం కార్యదర్శి,పెద్ది నర్సింహులు హాజరైయి మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గనులలో వివిధ కారణాల వల్ల మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డి.యం.యస్ సుధీర్ జి.ఖైసారే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అన్నీ గనులు,డిపార్ట్ మెంట్లలో వివిధ పనులను రక్షణతో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాద రహితంగా పని చేయడంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర ఎంతగానో ప్రాముఖ్యమైనదన్నారు.వారికి తగిన శిక్షణను ఇచ్చే ఉదేశ్యంతో ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించినట్లు తెలిపారు.యూనియన్ ప్రతినిధులు వ్యక్తుల సందేహాలను పరిగణలోకి తీసుకొని రక్షణపై రాజి లేకుండా పని చేసి, తగిన చట్టపరమైన జాగ్రత్తలు అమలు చేస్తూ సంబంధిత ప్రదేశాలలో ఎల్లవేళలా పాటించాలని సూచించారు.ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యుటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం,అర్జీ1,2,3,భూపాలపల్లి ఏరియాల జనరల్ మేనేజర్స్ అన్ని ఏరియాల రక్షణ అధికారులు,ఏరియా ఇంజనీర్స్,అన్ని గనుల సేఫ్టీ ఆఫిసర్స్,వర్క్ మెన్ ఇన్స్ పెక్టర్స్,మైనింగ్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

ఇందిరా భవన్ లో ముఖ్యా కార్యకర్తలతో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై దిశా నిర్దేశం చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల్ టౌన్,ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి).

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో మనం ఆశించిన ఫలితాన్ని పొందలేదు కొంత నిరాశ చెందాం.తర్వాత మీ అందరి సూచనలతో సహకారంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవికి రాజకీయాలకు అతీతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందడం జరిగింది.పట్టభద్రులు అంటే మేధావులు ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగ యువత మేధావులు ప్రాతినిధ్యం వహించే ఎన్నిక పట్టభద్రుల ఎన్నిక.సాధారణ ఎన్నికలు అంటే ఆర్థిక భారంతో ముడిపడి ఉంటుంది కానీ మనం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 42 నియోజకవర్గాల్లో మనం ఓట్లు సంపాదించి మొదటి ప్రాధాన్యత క్రమంలో గెలుపొందడం జరిగింది.నేను 1981వ సంవత్సరంలో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాను ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు దశాబ్దాల కాలం నుండి ప్రజా సేవలో ఉంటున్నాను.శాసనసభ ఎన్నికలు శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు వేరువేరుగా ఉంటుంది ఎవరికైతే 50 శాతం ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే గెలిచినట్టు ప్రకటిస్తారు.దేశ చరిత్రలో శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు మాత్రమే లెక్కించి గెలిచిన వ్యక్తి నేను మాత్రమే.తర్వాత 2023 శాసనసభ ఎన్నికలలో ఆశించిన ఫలితం రాలేదు మళ్లీ నిజామాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేసిన మనం ఆశించిన ఫలితం రాలేదు నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నిక రాజకీయ పరమైన ఎన్నికల జరగలేదు మతపరమైన ఎన్నికలాగా జరిగింది.శాసనసభ పార్లమెంట్ ఎన్నికలలో దెబ్బ మీద దెబ్బ పడటంతో మళ్లి ఇప్పుడున్న శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయడం కొంతవరకు వయస్సు మరియు ఆర్థికమైన సమస్యల వలన పోటీ చేయడానికి ధైర్యం చాలలేదు.కాబట్టి స్థానాన్ని భర్తీ చేయడానికి పార్టీ మరియు పాపులారిటీ అనేది చాలా ముఖ్యమైనది.పాపులారిటీ నరేందర్ రెడ్డి తో సాధ్యమవుతుంది అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానంభవించి ఎమ్మెల్సీ అభ్యర్థి టికెట్ ఇవ్వడం జరిగింది.మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉంటాడు.గతంలో విద్య కోసం గుంటూరు నెల్లూరు వైపు వెళ్లే వారిమి బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కూడా

గుంటూరు వెళ్లి చదివారు.అలాంటి సమయంలో నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందిస్తున్నాడు.ఉత్తర తెలంగాణలో లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అర్హత కల్పించిన అటువంటి ఘనత నరేందర్ రెడ్డిది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మొత్తం ఓటర్లలో 2/3 వంతు నరేందర్ రెడ్డికి తప్పకుండా వస్తుంది.మన ప్రత్యర్థి పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు మతతత్వ విధానాలు ఉండవచ్చు కానీ అభ్యర్థికి ఎటువంటి సిద్ధాంతాలు లేవు ఆయన ఓ వ్యాపారవేత్త ఒక రియల్ ఎస్టేట్ ఆయన ఓ విద్యావంతుడు కాదు విద్యావంతులను తీర్చిదిద్దలేదు.కాంగ్రెస్ పార్టీ ఒక లౌకిక వాదాలకు సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే పార్టీ ఒక సెక్యులర్ పార్టీ.మన పార్టీ అభ్యర్థికి బిజెపి పార్టీ అభ్యర్థికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది.మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన గెలుపు కోసం శాయశక్తుల పని చేయాలి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా దివ్యదర్శనరావు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):

తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు ఎన్నికయ్యారు. గురువారం పెద్దపల్లిలో జరిగిన ఎన్నికల్లో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నరేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, జిల్లా అధ్యక్షునిగా దివ్యదర్శనరావు ఏకగ్రీవంగా

ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి ఎంపీడీవో కే శ్రీనివాస్, కోశాధికారిగా ఎం సురేష్ ముత్తారం ఎంపీడీవో, ఉపాధ్యక్షులుగా బి శైలజ రామగిరి ఎంపీడీవో, ప్రచార కార్యదర్శిగా జి తిరుపతి ఓదెల ఎంపీడీవో, అసోసియేట్ సెక్రటరీగా రామ్మోహన చారి పాలకుర్తి ఎంపీడీవో, కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్ కుమార్ ధర్మారం ఎంపీడీవో, ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో ఎలిగేడు, ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన దివ్యదర్శనరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకుగాను పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవోల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, అందరి సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కారం చేస్తానని దివ్యదర్శనరావు స్పష్టం చేశారు. కాగా దివ్యదర్శనరావు ఎంపిక పట్ల మండలంలోని పలువురు కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మార్చిలోపు ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలి

రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ

గోదావరిఖని , ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)

రామగుండం కార్పొరేషన్ లోని వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ రుసుం వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్,పెద్దపల్లి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించి అపరాధ రుసుం తో సహా ట్రేడ్ లైసెన్స్ రుసుం మొత్తం మార్చి లోపు చెల్లించనట్లయితే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం సదరు వ్యాపారులపై చర్య తీసుకోనున్నట్లు తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి లైసెన్స్ ఫీ కూడా మార్చి 31 లోపు చెల్లించనట్లయితే ఏప్రిల్ 1 నుండి 25 శాతం పెనాల్టీ విధిస్తామని తెలిపారు.కొత్తగా ట్రేడ్ లైసెన్స్ పొందాలనుకున్న వారు,రెన్యువల్ చేసుకోదలచిన వారు https://emunicipal.telangana.gov.in/ వెబ్ సైట్ ద్వారా లేదా మీ సేవా కేంద్రాలలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.గది కొలతలు నమోదు చేసేటప్పుడు ఖచ్చితమైన వివరాలు ఇవ్వాలని,తప్పుడు కొలతలు నమోదు చేసినట్లు తనిఖీలో గుర్తిస్తే 25 రెట్ల పెనాల్టీ విధింకానున్నట్లు హెచ్చరించారు.కొలతల్లో మార్పు అవసరమైనట్లయితే నగర పాలక సంస్థ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని,నగదు చెల్లింపులు లేకుండా ఆన్ లైన్ విధానం లోనే ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలని సూచించారు.ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి వచ్చే ఫేక్ కాల్స్ కు స్పందించి మోసపోవద్దని హెచ్చరించారు.ట్రేడ్ లైసెన్స్ కు సంబందించి పూర్తి వివరాలు కావలసిన వారు నగర పాలక సంస్థ కార్యాలయంలోని పారిశుద్ధ్య విభాగంలో సంబందిత అధికారిని గాని స్వయంగా లేదా ఫోన్ నెం.9966626680 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

విద్య,ఉద్యోగాలు తెప్పించుకుందాం...పట్టభద్రుల ఆశా కిరణం నరేందర్ రెడ్డి ని గెలిపించుకుందాం...

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి)

ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వెలుగు నీడ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మోరే గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గురువారం వారు మాట్లాడుతూ విద్యా ఉద్యోగాలు తెప్పించుకుందాం పట్టభద్రుల ఆశాకిరణం నరేందర్ రెడ్డిని గెలిపించుకుందామని. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యతో రాష్ట్ర పేరెంట్స్ ను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోని ముఖ్యమైన వైద్య విద్యలో ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణిలో నిలబెట్టడానికి తన వంతు కృషిచేశారని విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగా భావించి శ్రమించిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులు సాధిస్తారని గణేష్ వివరించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన మొదలైన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ అన్నను గెలిపించి ప్రజాపాలనను మరింత ముందుకు తీసుకుపోవాలని కోరుతూ శంకరపట్న%శీ% మండల కేంద్రంతో పాటు ములంగురులో గడప గడప ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలొ కోరపల్లి శివప్రసాద్ యువజన. స్వచ్ఛంద సేవ సంస్థల నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఘనంగా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు

గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకల కార్యక్రమం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు

సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా శ్రేణులకు మిఠాయిలు పంచినారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు కలిగించాలని భగవంతుని ప్రార్థించారు. కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ ద్వారా సేవలు చేయాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరకృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలికూరి నాగరాజు, సేవాదళ్ మహిళా నాయకురాలు రజియా బేగం, వెనిగండ్ల సత్యనారాయణ, బడేమియా, మున్నా, %బాఎ% జాని ,గంగాధర్, ముజాహిద్దీన్, ఖాజా ,జాని, జహీర్ భాయ్, బాబా తదితర నాయకులు పాల్గొన్నారు.

నూతన ఒరవడి లో జీవి మాల్ ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి ఫిబ్రవరి20 ప్రజా జ్యోతి.

నూతన ఒరవడిలో జీవి మాల్ ఉందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం పట్టణంలోని జీవి మాల్ లో ఏర్పాటు చేసిన కిడ్స్ కిచెన్ అప్లైన్స్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు క్రితం జీవి మాల్ బట్టల షాప్ ఏర్పాటు చేసినారని, దానివలన ఎంతో నిరుపేదలకు ఉపాధి కల్పించారని, ఇంకా ఇలాంటి షోరూములు పెట్టడం వలన, ఇంకా ఎంతోమందికి ఉపాధి దొరుకుతుందని, సత్తుపల్లి

కూడా దినదినాభివృద్ధి చెందుతుందని ఇంకా చెందాలని ఆశించారు. ఈ విధంగా షాపింగ్ మాల్ ఉంటే ఎందరకో జీవనోపాధి లభిస్తుందని తెలియజేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్, గాదే చెన్నారావు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ కమల్ పాషా, నారాయణవరపు శ్రీనివాస్, యూనిస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ స్థల సేకరణ ఖర్చు విరాళంగా ఇచ్చిన చిక్కుల కుటుంబం

కల్లూరు ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):

లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మారెమ్మ దేవాలయాల నిర్మాణం కొరకు స్థలం లేకపోవడంతో స్థలం

కొనుటకు చిక్కుల అనసూయ భర్త చిక్కుల అప్పయ్య జ్ఞాపకార్థంగా కుమారులు చిక్కుల వెంకట రామారావు, రమేష్, మురళీకృష్ణ, గంధం స్వరాజ లక్ష్మి లు లక్ష్మీపురం గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఆలయ నిర్మాణం కొరకు రెండుకుంటల స్థలం కొనుటకు గురువారం రూ. 2,15,116 /- ల చెక్కును విరాళంగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే గూగులోతు లక్ష్మీ, సుక్య లు గ్రామ ప్రజల సమక్షంలో ఆలయ నిర్మాణం కొరకు ఒక కుంట స్థలం విరాళంగా ఇవ్వటం జరిగింది. ఆలయ నిర్మాణ స్థల సేకరణకు సహకరించిన చిక్కుల కుటుంబానికి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, పెద్దలను శాలువాతో ఘనంగా సత్కరించి సంత్ శ్రీ సేవాలాల్ లక్ష్మీపురం గోర్ సేన తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

షేవింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శైలజ భర్త శ్యామల పాప చెవులు కుట్టిచ్చిన సందర్భంగా రైల్వేస్టేషన్లో చుట్టుపక్కల ఉన్న అభాగ్యులకు, నిరుపేదలకు, దివ్యాంగులకు సుమారుగా 200 మందికి షైనింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఇలా చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షైనింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ నిమ్మటూరి ప్రవీణ్, సెక్రటరీ కొత్తపల్లి పుష్ప, తెలంగాణ స్టేట్ టీమ్ మెంబర్స్ మహమ్మద్ అలీ, ధనమ్మ, మహమ్మద్ అప్రోజో, శ్రీను, దుర్గాప్రసాద్ గాలి తదితరులు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమించక తప్పదు

పెన్షనర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య.

సత్తుపల్లి ఫిబ్రవరి20 ప్రజా జ్యోతి:

విశ్రాంతి ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఆందోళన వ్యక్తం చేసిన సమావేశంగత రాష్ట్రప్రభుత్వంఉద్యోగ, ఉ

పాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించినందుకు తగిన మూల్యం చెల్లించు కుంది. ప్రస్తుత ప్రభుత్వం మార్చి నెల వరకు గడువు కోరింది. అందుకే వేచిచూస్తున్నాం. సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వ నిర్ణయాలలో మార్పు రాకపోతె ఆతరువాత ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్యఅన్నారు. గురువారం స్థానిక సంఘ భవనంలో పెన్షనర్స్ డే ఘనంగాజరుపుకున్నారు. యూనిట్ అధ్యక్షులు కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాన్ని మార్చడంలో విశ్రాంత ఉద్యోగులు క్రియాశీల పాత్ర వహించారని అన్నారు. ముఖ్యంగా వృద్ధాప్య దశలో వచ్చే వ్యాధుల, చికిత్సకు ఉపయోగ పడే ఆరోగ్య పథకాన్ని అమలు చేయక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి శరత్ బాబు మాట్లాడుతూ పెన్షన్ భారం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తప్పించుకునే ధోరణితో సిపియస్, యుపియస్, వంటి పథకాలను అమలు పరచే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. దశాబ్దాల తరబడి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి వృద్ధాప్య దశలో ఆదుకోవలసిన బాధ్యత ఇరు ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్ల చెల్లింపులకు ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న 'ఈ కుబేర్' విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. సంవత్సరాల తరబడి నిధులు మంజూరు కాక రిటైరైన వారు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్స్ డే కార్యక్రమంలో భాగంగా గత సంవత్సర కాలంలో ఉద్యోగ విరమణ చేసిన 27మంది వివిధ శాఖల విశ్రాంత ఉద్యోగులనుసత్కరించారు. ఈ సమావేశంలో భాగంగాహెల్త్ కార్డులు మంజూరు చేసి ఈహెచెస్ పథకం అమలు చేయాలని, ఈ కుబేర్ విధానం తొలగించి జిల్లా పరిధిలోనే నిధులు విడుదల చేయాలని, ఓల్డ్ పెన్షన్ విధానం అమలు పరచాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులుచెంచిరెడ్డి, రఘుపతి రెడ్డి, సత్తుపల్లి యూనిట్ నాయకులుబద్రుద్దీన్, ప్రకాశరావు, వెంకటరత్నం, రామిశెట్టి సుబ్బారావు, బూరుగు దాసు, సీతయ్య, సాంబశివరెడ్డి, మధుసూదన రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తూ ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ

27న నిర్వహించు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా

కార్యక్రమంలో పాల్గొన్న డి.ఆర్.ఓ. పద్మశ్రీ మాట్లాడుతూలి శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎన్నికలు నిర్వహించుటకు సమాయత్తం కావాలని, ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణ లో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని, మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. మాస్టర్ ట్రైనర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవిలు పోలింగ్ నిర్వహణపై, బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించి, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేసి, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు కనపడే విధంగా పేపర్ అతికించాలని సూచించారు. పోలింగ్ కు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి చెక్ లిస్ట్ ప్రకారం ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని పోలింగ్ సామాగ్రి తీసుకొని వెళ్ళాలని సూచించారు.

ఓటర్ సీక్రెసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని, సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్ లో ఉన్న ఓటర్ లకు స్లిప్పులు ఇచ్చి ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ ల ప్రిపరేషన్, స్టాట్యూటరీ, అన్ స్టాట్యూటరీ సామాగ్రి, ఎన్నికల సంబంధ నివేదికల పూరింపు, డైరీల నమోదు లపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్ పై హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సింగరేణి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల 49వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ

సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ వీసం. కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర పాఠశాలలో లేవని, నామమాత్రపు ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు అనేక సహపాఠ్య అంశాలలో కూడా మన జిల్లా, రాష్ట్రం, జాతీయ స్థాయిలో గుర్తింపు సంపాదించడం సంతోషకరమని పేర్కొన్నారు. సింగరేణి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యాన్సిసి, క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనలో ఇతర పాఠశాలల కంటే ముందంజలో ఉన్నారని తెలిపారు. ఇలా ముందంజలో ఉన్న ఈ పాఠశాలలకు రాబోయే రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, సింగరేణి పాఠశాలలో గతంలో సాధించిన విజయాలను, అలాగే విద్యార్థి, విద్యార్థులను ప్రశంసిస్తూ మీరు కష్టపడి చదివితే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అదేవిదంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు వి. రమ, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్, ఎడ్యుకేషన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, డివైపీఎం సునీల్, ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విష్ణు ప్రియ, ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు..రూ,, 2,10,000/- జరిమానా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇంటి బయట ఆడుకుంటున్న పన్నెండు ఏళ్ల బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితులకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె. ఉమాదేవి గురువారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2021 ఫిబ్రవరి 7 న ఇంటి బయట ఆడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు మాయమాటలతో బలవంతంగా మోటార్ సైకిల్ పై తీసుకెళ్లి నగర శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో %జతీ. చీశీ. 70/2021.నాజ్రూజూరూ .198/2021.ఖ/నా 376ఖూదీ,366,294(ఎ),323,506,109 ఖ్రూజ ఉ నావష.4 ఉ 17 శీట ఖ్రూజూ% యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు ఈ కేసు విచారించిన జడ్జి .. బాలిక కిడ్నాప్ లైంగికదాడికి పాల్పడిన %ఖూ%1 నిందుతుడు కాలేపల్లి సంపత్ 25 సం,, (ఆటో డ్రైవర్, రమణగుట్ట ఖమ్మం) సహకారించిన %ఖూ%2 నిందుతుడు పసువుల నవీన్ 25 సం,, (పెయింటర్, మంచికంటి నగర్, ఖమ్మం) లకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధించారని తెలిపారు. ఈ సందర్భంగా కీలకమైన కేసులోని నిందుతులు నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ. శంకర్, ఇన్స్పెక్టర్ వెంకన్న బాబు, (ప్రస్తుతం డిఎస్పీ ఇంటిలిజెన్స్) ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రావు, నాగేశ్వరరావు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. భవిష్యత్తులో కేసుల నుండి నిందుతులు తప్పించుకోకుండా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

టేకులపల్లి, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి :

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు సూలనగర్ మాజీ సర్పంచ్ అజ్మీర శివ, బుజ్జిల కుమారుడు అశోక్ (33) రాత్రి తన ద్విచక్ర వాహనంపై టేకులపల్లి నుంచి సులానగర్ వెళ్తున్న క్రమంలో పెట్రోల్ బంక్ సమీపంలోనీ టిప్పర్ లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద కేఓసీ నుంచి బొగ్గులోడుతో కొత్తగూడెం వైపు వెళ్తున్న టిప్పర్ రోడ్డు మధ్యలో ఇష్టారాహితంగా నిలిపి వేసిన లారీకి కనీసం పార్కింగ్ లైట్లు, బ్రేక్ లైట్లు లేవు అయితే అదే సమయంలో సులానగర్ అశోక్ అనే వ్యక్తి బైక్పై వెళ్తుంటే ఎదురుగా వస్తున్న వాహన లైటింగ్ కు టిప్పర్ కనిపించకపోవడంతో వెనకాల నుంచి ఢీకొట్టాం జరిగింది. ఢీ కొట్టిన అశోక్ కు తీవ్రంగా గాయపడిన తనను కొత్తగూడెం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. తండ్రి అజ్మీర శివ ఫిర్యాదు మేరకు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇసుక లారీ పట్టివేత

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):

అనుమతులు లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ సారపాక గ్రామ శివారులో అక్రమంగా ఇసుక నిల్వ ఉంచి లోడింగ్ చేసుకుని తరలిస్తున్న లారీను గురువారం పోలీసులు పట్టుకున్నారు. సారపాక నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న %ఖూ28ఖూ%6696 నెంబర్ గల లారీని పట్టుకొని సరైన అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ కొనకండ్ల వెంకన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై అన్నారు.

వ్యవసాయ రంగానికి నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ అందించాలి

ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:

కరెంటు కోత, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర త్రీఫేస్ విద్యుత్ అందించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు, ఇల్లందు మండల నాయకులు వజ్జ వీరభద్రం, ఏఐయుకెఎస్ జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ, శ్రీరామ్ కోటన్నలు డిమాండ్ చేశారు. గురువారం కొమరారం, పోలారం, సబ్ స్టేషన్ ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా కొమరారం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించి అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్తు ను ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేడు కరెంటు కోతలలో వోల్టేజి సమస్యలతో రైతాంగం సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం

చేశారు. లో వోల్టేజ్ సమస్య మూలాన ఎన్నో మోటర్లు కాలిపోతున్నాయని, కోతమూలాన కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితులలో రైతాంగం మోటార్ల వద్దని రేయి పగలు అనేది లేకుండా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకొని తమ రక్తాన్ని చెమటగా చేసి పంటలు పండిస్తున్న రైతన్న ఎన్నో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా కార్పొరేట్ కంపెనీలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు ఇస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రైతుల పడుతున్న ఇబ్బందులను కరెంటు కోత, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తూ వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ ను ఇవ్వాలని, లేని యెడల జిల్లా స్థాయిలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూకంటి గాంధీ, వాంకుడోత్ శంకర్, బుర్ర లక్ష్మయ్య, ఇస్లావత్ కోటేష్, ధరావత్ దేవా, కోరం ముత్తక్క, అజ్మీర ప్రభాకర్, చందావత్ బాలు! గడ్డం రవి! కోడి కృష్ణ, భూక్య పాషా, కుంజ సమ్మన్న, తనకం సత్యం, గుగులోత్ భద్రు, కాంపాటి జగ్గులు, కాంపాటి ఎల్లెందర్, భయ్యా వెంకన్న, అజ్మీరా పవన్, కాంపాటి సందీప్, అజ్మీర రాంజీ, పల్లె రాములు, గూగులోతు వినోద్, ధరావత్ హరిలాల్, జాటోత్ బిక్క, మోడం రాంబాబు, తేలే లక్ష్మయ్య, వల్లోజు చంద్రశేఖర్, బండి నారాయణ, మోడం సంపత్. ఇర్ప రామ చుక్కయ్య, ఈసాల బాబు, బానోతు వీరన్న, భూక్య కిషన్, బొల్లె మహేందర్, జరపల బాబురావు, అజ్మీరా పెద్ద సక్రం, బానోత్ జగ్గు, బొల్లం రామలింగం, రాసాల విక్రం, బొల్లం శ్రీను, అజ్మీర సక్రాం, మూడు మంజీలాల్, వాంకుడోత్ హరిలాల్, బాదావత్ లచ్చిరాం, భూక్య చిన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ శ్రీనివాసులు సేవా సంస్థ వారిచే పదో తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ

సోల్జర్ కి గన్ను ఎంత ముఖ్యమో, విద్యార్థి కి పెన్ను అంత ముఖ్యం

జగిత్యాల,ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి)

10వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి, ఆశీర్వాదం ఇస్తూ "శ్రీ బాసర సరస్వతి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన పెన్నులను" మహారాజ్ గత 10 సంవత్సరాలుగా ఉచితముగా అందిస్తున్నారు.అలాగే ఈ సంవత్సరం కూడా 2.5

లక్షల విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారు, వారందరికీ ఫిబ్రవరి 2025 లోపున పెన్నులు అందచేయాలని సంకల్పించారు. ఈ సంకల్పం లో భాగంగా ఇంతటి పుణ్య దైవకార్యంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థకు పాలుపంచుకునే అవకాశం ఇవ్వమని కోరగా గురువు శ్రీనివాసుల సేవా సంస్థ ను అభినందిస్తూ, భగవానుగ్రహం మీకు ఎల్లపుడు ఉంటుంది అని ఆశీర్వదిస్తూ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ జగిత్యాల జిల్లా శ్రీనివాసుల స్వచ్ఛంద సంస్థ ద్వారా చిలుకూరి బాలాజీ దేవాలయం లో వసంత పంచమి రోజు పూజించిన పెన్నులను ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదివే విద్యార్థుల కోసం ఈ పూజించిన పెన్నులను విద్యార్థిని విద్యార్థులకు శ్రీనివాసుల స్వచ్ఛంద సేవా సంస్థ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, భోగ శ్రీనివాస్, చింత శ్రీనివాస్, ఇతర శ్రీనివాస నామధేయులు, స్కూల్ హెడ్మాస్టర్ సహ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

అందరికీ అందుబాటులో 'స్వరాత్మిక - గీత మంజరి' గీత సంకలనం

హైదరాబాద్(ప్రజాజ్యోతి):

హైదరాబాద్ నివాసి మరియు సత్నా మధ్యప్రదేశ్ కు చెందిన కవి, రచయిత మరియు సాహిత్యకారుడు ఆచార్య ప్రతాప్ యొక్క మొదటి గీత సంకలనం 'స్వరాత్మిక - గీత మంజరి' ప్రచురించబడింది. ఈ సంకలనం ఇప్పుడు అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్‌లో లభ్యమవుతోంది, అలాగే దీని ఈ-కాపీని కిండిల్ బుక్ స్టోర్ మరియు గూగుల్ బుక్ స్టోర్‌లో కూడా కొనుగోలు చేయవచ్చు. ఈ సంకలనంలో ఆచార్య ప్రతాప్ యొక్క దాదాపు అన్ని ప్రాతినిధ్య గీతాలు సేకరించబడ్డాయి, ఇవి ఆయన సాహిత్య జీవితంలోని వివిధ కోణాలను ప్రతిబింబిస్తాయి. 'స్వరాత్మిక - గీత మంజరి' హిందీ సాహిత్య ప్రపంచంలో ఒక ముఖ్యమైన కొత్త అధ్యాయం కావచ్చని భావిస్తున్నారు. సంస్కృత పండితురాలు శాస్త్రి రేఖా సింగ్ ఈ సంకలనానికి ముందుమాట రాశారు, ఇందులో ఆమె ఆచార్య ప్రతాప్ గీతాల లోతును మరియు వారి సాహిత్య సహకారాన్ని వివరించారు. ఆమె విమర్శనాత్మక దృక్పథం ఈ కృతికి కొత్త పరిమాణాన్ని ఇచ్చింది. ప్రచురణకర్త బుక్ క్లినిక్ ప్రకాశన్ నిర్వాహకుడు హితేష్ సింగ్ రాజ్‌పుత్ మాటల్లో, "ఆచార్య ప్రతాప్ గారి గీతాలు పాఠకులను లోతుగా ప్రభావితం చేస్తాయి. వారి భాష సరళంగా ఉంటూ కూడా భావపూరితమైనది, ఇది పాఠకుల హృదయాలను తాకుతుంది. ఈ సంకలనం ద్వారా మేము వారి రచనలను మరింత ఎక్కువ మంది పాఠకులకు చేరవేయాలనుకుంటున్నాము." ఆచార్య

ప్రతాప్ తన మొదటి సంకలనంతోనే హిందీ సాహిత్యంలో తనదైన ప్రత్యేక గుర్తింపును పొందారు. వారి భాషాశైలి, విషయ వస్తువు మరియు అభివ్యక్తి ప్రత్యేకత వారిని సమకాలీన కవుల నుండి వేరుగా నిలబెట్టింది. 'స్వరాత్మిక - గీత మంజరి'లో చేర్చబడిన గీతాలు జీవితంలోని వివిధ కోణాలను వెలుగులోకి తెస్తాయి - ప్రేమ, ప్రకృతి, జాతీయత, ఆధ్యాత్మికత, మరియు సామాజిక చైతన్యం. సంకలనం యొక్క ప్రత్యేకత ఏమిటంటే ఇందులో సాంప్రదాయ మరియు ఆధునిక భావజాలాల మధ్య అందమైన సమన్వయం కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ పుస్తకం యొక్క ముందస్తు బుకింగ్ జరుగుతోంది, దీని పట్ల పాఠకులు ఉత్సాహం చూపిస్తున్నారు. సాహిత్య ప్రేమికుల నుండి పుస్తకానికి ప్రాథమిక స్పందన చాలా సానుకూలంగా ఉంది. సాహిత్య విమర్శకులు డా. ఓం నిశ్చల్ (ఢిల్లీ) ప్రకారం, "ఆచార్య ప్రతాప్ గారి గీతాలలో జీవితంలోని వివిధ రంగులు సమ్మిళితమై ఉన్నాయి. ఈ సంకలనంలో వారు భారతీయ సంస్కృతి, ఆధునిక జీవన సవాళ్లు మరియు మానవీయ సంవేదనలను చాలా సహజంగా ప్రస్తుతపరుస్తారు." పుస్తక ఆవిష్కరణ వేడుక త్వరలో నిర్వహించబడనుంది, ఇందులో పలువురు ప్రముఖ సాహిత్యకారులు మరియు సాంస్కృతిక కార్యకర్తలు పాల్గొననున్నారు. ఒక ఇంటర్వ్యూలో ఆచార్య ప్రతాప్ ఇలా అన్నారు, "నా ప్రయత్నం ఎప్పుడూ హిందీ భాష మరియు సాహిత్య సమృద్ధికి దోహదం చేయడమే. 'స్వరాత్మిక - గీత మంజరి'లో నేను నా జీవితంలోని వివిధ అనుభవాలను గీతాల ద్వారా వ్యక్తపరిచాను. ఈ సంకలనం పాఠకులకు నచ్చి వారిని ప్రేరేపిస్తుందని ఆశిస్తున్నాను."అనేక విశ్వవిద్యాలయాలు మరియు సాహిత్య సంస్థలు ఆవిష్కరణ తర్వాత ఈ పుస్తకంపై చర్చా సదస్సులు నిర్వహించాలని యోజిస్తున్నాయి, దీని ద్వారా యువతరానికి కూడా హిందీ సాహిత్యంతో అనుసంధానం కావడానికి అవకాశం లభిస్తుంది. 'స్వరాత్మిక - గీత మంజరి' ధర ముద్రిత ప్రతికి 210

రూపాయలు మరియు ఈ-బుక్ కు 51 రూపాయలుగా నిర్ణయించబడింది. పుస్తక ప్రజెంటేషన్ మరియు అలంకరణ కూడా అద్భుతంగా ఉంది, దీనికి ప్రచురణకర్త ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సంకలనం సాహిత్య ప్రేమికులకు మాత్రమే కాకుండా, యువతరానికి కూడా స్ఫూర్తినిచ్చే వనరుగా నిలవగలదు, వారికి హిందీ సాహిత్యపు సమృద్ధ సంప్రదాయాన్ని తెలుసుకునే అవకాశం లభిస్తుంది.

ఇసుక అక్రమ రవాణా పై తనిఖీలను తీవ్రతరం చేయాలి

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ఎంపీడీవోలు, తహసిల్దారులు సందర్శించి వారంలోగా నివేదిక ఇవ్వాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా నిఘాను, తనిఖీలను తీవ్రతరం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో ఉదయాదిత్య భవన్ లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఆయా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు, అనుమతించిన వారికి మాత్రమే ఇసుకను తీసుకువెళ్లే అధికారం ఉందని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇందుకు ఇసుక రీచ్ ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు, హైరెజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమైన ఇసుక రీచుల వద్ద డ్రోన్ సర్వే సైతం చేయించడం జరుగుతుందన్నారు. పరిమితికి మించి ఇసుకను తవ్వినట్లయితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్ లను ఎంపీడీవోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించి వారంలోగా పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి కొన్ని ఇసుక రీచుల ద్వారా అనుమతితో, అలాగే

అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా జరగకుండా ఎంపీడీవో, తహసిల్దార్, పోలీస్, మైనింగ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో 24 రీచ్ లలో ఇసుకను తీసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిని బలోపేతం చేస్తామని, ఇందుకు పోలీసు సహకారం కావాలని జిల్లా ఎస్పీని కోరారు. ప్రతి కొత్త రీచ్ ను ఎంపీడీవో ప్రత్యక్షంగా పరిశీలించాలని చెప్పారు. నది లోతట్టు ప్రాంతంలో ఇసుక తవ్వడానికి వీలులేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఇసుక అక్రమ రవాణాను గట్టిగా అరికట్టాలని, ఇందుకు సంబంధం ఉన్న ప్రతి శాఖ అధికారి గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా 31 గ్రామాలలో ఇండ్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని, అనుమతించిన ఇండ్లకు మాత్రమే ఇసుకను మంజూరు చేయాలని, ఈ విషయంలో ఎంపీడీవోలు, తహసిల్దార్లు పూర్తి కఠినంగా ఉండాలని, అలాగే గృహ నిర్మాణ శాఖ పీడీ సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. సాంక్షన్ మంజూరు పత్రం ఇస్తేనే ఇసుక ఇవ్వాలని పునరుద్ఘాటించారు. ఇసుకకు సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యంగా ఉండవద్దని, అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇసుక పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు వెంటనే స్పందించాలని తెలిపారు. అనుమతించిన ఇసుక రీచ్ ల వద్ద, ముఖ్యంగా లోడింగ్ పాయింట్ల వద్ద సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుకను తవ్వేందుకు అనుమతి ఉంటుందని, సాయంత్రం 5 దాటిన తర్వాత ఎవరైనా లోడింగ్ పాయింట్ల వద్ద ఇసుకను తవ్వినట్లయితే కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు గాను గడచిన నాలుగు నెలల క్రితమే జాయింట్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీములన్ని మరోసారి గుర్తించిన ఇసుక రీచులన్నింటిని సందర్శించాలని అన్నారు. ఎక్కడ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా అయ్యే అవకాశాన్ని కల్పించవద్దని ఆయన కోరారు. తహసిల్దారులు ఎక్కడైనా ఇసుకకు అనుమతులు ఇస్తే ఒక కాపీని పోలీస్ డిపార్ట్మెంట్ కు ఇవ్వాలని కోరారు. దేవరకొండ ఏసీపీ మౌనిక మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తీసుకు వెళ్లే వారికి అలా తీసుకువెళ్లకుండా కౌన్సిలింగ్ చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఇప్పటివరకు ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టగలిగామని, ఇకపై కూడా సంయుక్త బృందాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచులను తక్షణమే సందర్శించి వివరాలు ఇవ్వాలని, రిజర్వాయర్ల నుండి ఇసుకను తీసుకు వెళ్లినప్పుడు అలాగే ఇసుక డంప్ చేసే ప్రాంతం వద్ద రిజిస్టర్లను నిర్వహిస్తే అక్రమ రవాణాను అరికట్టవచ్చు అని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు. డీఎస్పీలు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

వ్యవసాయ రంగానికి మార్చి నాటికి వెయ్యి మెగావాట్లు అవసరం అయ్యే అవకాశం

విద్యుత్ అధికారులు అనుమతి లేకుండా

కార్య స్థానాన్ని విడిచి వెళ్ళరాదు

ప్రతి సబ్ స్టేషన్, సిపిఆర్, డిపిఆర్ లను తనిఖీ చేయాలి

వచ్చేనెల లో క్విక్ రెస్పాన్స్ టీం వాహనలు

దక్షిణ తెలంగాణ పంపిణి సంస్థ సీఎండి ముషారఫ్ ఫరూకి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని దక్షిణ తెలంగాణ పంపిణి సంస్థ సీఎండి ముషారఫ్ ఫరూకి ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి వేసవి కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరం ఫిబ్రవరి 20 నాటికి నల్గొండ జిల్లాలో 66 సబ్ స్టేషన్ లపై ఓవర్ లోడ్ ఉండేదని, ఈసారి ఒక్క సబ్ స్టేషన్ లో కూడా ఓవర్ లోడ్ లేదని, అయితే వారం రోజుల నుండి లోడ్ పెరుగుతున్నదని, గత సంవత్సరం ఫిబ్రవరి చివరి నాటికి జిల్లాలో 966 మెగావాట్ల విద్యుత్ వినియోగం ఉండగా, ఈసారి ఇప్పటికే 1000 మెగావాట్లు దాటిందని, అయినప్పటికీ ఎలాంటి ఓవర్ లోడ్ లేదని అన్నారు.

విద్యుత్ అధికారులు, జిల్లా యంత్రాంగం సహకారంతో ఎలాంటి విద్యుత్తు ఇబ్బందులు లేకుండా గత సంవత్సరం మంచి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అలాగే పనిచేసి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి మార్చి 15 నాటికి 1,000 మెగావాట్ల పైన విద్యుత్తు అవసరం ఉండే అవకాశం ఉందని, ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మార్చి 31 వరకు ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కునేందుకు సిద్ధం కావాలని, విద్యుత్ అధికారులు అనుమతి లేకుండా కార్య స్థానాన్ని విడిచి వెళ్ళవద్దని, ప్రతి సబ్ స్టేషన్ ,ప్రతి సిపిఆర్, డిపిఆర్ లను తనిఖీ చేయాలని, జిల్లాలో ఏ ఒక్క లైను, లేదా ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ కావడానికి వీలులేదని, లేదంటే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితులలో నెట్ వర్క్ మీద లోడ్ పెరగకుండా చూడాలని, ఎక్కడైనా బ్రేక్ డౌన్ అయితే వెంటనే పునరుద్ధరించాలని, విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. సబ్ స్టేషన్ డివిజన్ కు ఒక క్విక్ రెస్పాన్స్ టీం వాహనం చొప్పున నల్గొండ జిల్లాకు తొమ్మిది వాహనాలు మంజూరు చేయడం జరిగిందని, మార్చి 15 లోగా వీటిని అమల్లోకి తీసుకురావాలని ఆయన

చెప్పారు. మున్సిపాలిటీలలో ఉన్న సబ్ స్టేషన్లు, లైన్లు, ఇతర పనులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైన త్వరగా వాటిని పూర్తిచేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో విద్యుత్ సమస్యను అధిగమించేందుకు ఇదివరకే విద్యుత్ అధికారులతో సమీక్షించడం జరిగిందని, జిల్లాకు 9 క్విక్ రెస్పాన్స్ టీం వెహికిల్లను ఇచ్చినందుకు ఆమె సీఎం డికి కృతజ్ఞతలు తెలిపారు. మోడల్ సబ్ స్టేషన్ కు స్థలాన్ని చూస్తామని, ఆటో చేంజ్ ఓవర్ ఏర్పాటు చేస్తామని, అన్ని ఏరియా ఆసుపత్రులకు విద్యుత్ సమస్య రాకుండా చూడాలని, ఎక్కడైనా సమస్య ఉంటే తమదృష్టికి తీసుకురావాలని విద్యుత్తు అధికారులతో కోరారు. అదన కలెక్టర్ జె.శ్రీనివాస్, విద్యుత్ శాఖ డైరెక్టర్ ఎం. నరసింహ, సిఈ కమర్షియల్ బిక్షపతి, రూరల్ సిఇ బాలకృష్ణ, జిల్లా ఎస్సీ ఏ. వెంకటేశ్వర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

తాగునీటి సమస్య నివారణకు 150 రోజుల ప్రణాళిక

- **జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూడాలి**
- **అత్యవసర మరమ్మతులను గ్రామపంచాయతీ నిధులు**
- **హ్యాండ్ పంపులు, తాగునీటి పైప్ లైన్లు మరమ్మతులు తక్షనం చేయించాలి**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:

గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీవోలు, తహసిల్దారులను ఆదేశించారు.గురువారం

ఆమె ఉదయాదీత్య భవన్లో తహసిల్దారులు, ఎంపీడీవోలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు.ఎక్కడైనా తాగునీటి పైపులు, నల్లాలు తదితర అత్యవసర మరమ్మతులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధుల నుండి చేయించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రైవేటు వ్యవసాయ బోర్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.పట్టణాలు, గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రూపొందించే వేసవి కార్యాచరణ ప్రణాళికలో స్పష్టమైన రోడ్ మ్యాప్ తయారు చేయాలని, ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, రానున్న 150 రోజులకు ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తాగనీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామీణ ప్రాంతానికి కార్యాచరణ ప్రణాళికను అధ్యయనం చేయడం జరిగిందని, మిషన్ భగీరథ గ్రిడ్ లో అలాగే నీటి సరఫరా లో ఎలాంటి సమస్యలు లేవని, అంతర్గత సరఫరా లో ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందని, ఎక్కడైనా హ్యాండ్ పంపులు, తాగునీటి పైప్ లైన్లు మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. తాగు నీటి ట్యాంకులను, ఓహెచ్ఎస్ఆర్లను శుభ్రం చేయించాలని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలని తాగునీటి ట్యాంకులపై తప్పనిసరిగా మూతలు ఉంచాలని తెలిపారు. మిషన్ భగీరథ ఈఈ వంశీ కృష్ణ మాట్లాడుతూ వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న ప్లాన్ ఏ, బి, సి కార్యక్రమాలపై వివరించారు. నూటికి నూరు శాతం మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అయ్యే చోట గ్రామపంచాయతీ మోటార్లను వాడవద్దని తెలిపారు. ప్లాన్ సి కింద ఎక్కడ తాగునీటి ఓనర్లు లేని చోట మాత్రమే వ్యవసాయ బోర్లు లీజుకు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్రామాలలో తాగు నీటి ట్యాంకులు, పథకాలు, పైపులైన్లు లీకేజీ వంటి ఉంటే తక్షణమే గుర్తించాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967